అనుదినం జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

హన్మకొండ, వరంగల్, జయశంకర్, ములుగు, జనగామ, మహబూబాబాద్

సోమవారం 06 ఫిబ్రవరి 2023



నేటి నుండి రేవంత్‌రెడ్డి పాదయాత్ర

- మేడారం నుండి హాత్ సే హాత్ జోడో
- పస్రాలో పది వేల మందితో కార్నర్ మీటింగ్

వివరాలు 1 లో...



రేవంత్‌రెడ్డిని విమర్శించే స్థాయి సతీష్‌రెడ్డికి లేదు

- కిసాన్ కాంగ్రెస్

వివరాలు 1 లో...



ప్రజా సమస్యలపైప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకే..

ప్రజాగొంతుక రేవంత్‌రెడ్డి యాత్ర

రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర స్ఫూర్తిగానే రేవంత్ రెడ్డి హాత్ సే హాత్ యాత్ర

రాష్ట్రంలో 60 నియోజక వర్గాల్లో పిసిసి అధ్యక్షులు యాత్ర ఉంటుంది

మొట్టమొదట పోరాట వీరవనితలు సమ్మక్క సారలమ్మ పోరాటగడ్డపై ప్రారంభం

కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, అభిమానులు మేధావులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలి

వివరాలు 1 లో...

- టీపీసీసీ ఉపాధ్యక్షులు మల్లు రవి, గాంధీభవన్ ఇన్‌చార్జి కిరణ్, ఎమ్మెల్యే సీతక్క



తైక్వాండో శిక్షణా తరగతులు ప్రారంభం

నవతెలంగాణ- ములుగు

తైక్వాండో శిక్షణ తరగతులను ములుగు సీఐ రంజిత్ కుమార్ ప్రారంభిం చారు. జిల్లా కేంద్రంలోని ఎస్బీఐ పక్కన నూతన భవనంలో శిక్షణా తరగతులు ఆదివారం ప్రారంభమయ్యాయి. ఐదు సంవత్సరాలకు పైగా ఎస్ఎంఎ తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో మాస్టర్ తను గుల అనిల్ యాదవ్ పర్యవేక్షణలో టైక్వాం డో శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ తైక్వాండో నేర్చుకోవడం ద్వారా పిల్లలు శారీరక, మానసికంగా ఆరోగ్యం ఉంటారన్నారు. 40 మందికి పైగా విద్యార్థులు శిక్షణ పొందుతూ రాష్ట్ర జాతీయ స్థాయిలో మెడల్స్ సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. తైక్వాండో మాస్టర్ అనిల్ యాదవ్ మాట్లా డుతూ శిక్షణ పోటీలలో రాష్ట్ర జాతీయ స్థాయిలో మెడల్స్ సాధించడం వల్ల ఉన్నత చదువులు ఉద్యోగాలలో రిజర్వేషన్ సౌకర్యం ఉంటుందని అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో ఎస్ఎంఎ తైక్వాండో అసోసి యేషన్ ద్వారా ప్రతిరోజు శిక్షణ ఇస్తున్నట్టు తెలిపారు. ములుగు జిల్లా కేంద్రంలో ఈ అవకాశాన్ని విద్యార్థులు వినియోగించు కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వాసుదేవ రెడ్డి, జర్నలిస్ట్ సిహెచ్.రాజువర్ధన్ పోస్టాఫీస్ సమ్మయ్య, తైక్వాండో మాస్టర్ వంశీ,జన్ను విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దంపేట బ్రిడ్జి వద్ద మిషన్ భగీరథ పైపులైన్ లీకేజీ..


నవతెలంగాణ-మహాదేవపూర్



మహాదేవపూర్ మండలం పెద్దంపేట బ్రిడ్జి వద్ద ఆదివారం సాయంత్రం మిషన్ భగీరథ పైపులైన్ లీకేజీ అయింది. దీంతో నీరు వృథాగా పోతోంది. ఇది నాణ్యత లోపమా ? అధికారుల నిర్లక్ష్యమా ? కాంట్రాక్టర్ నిర్లక్ష్యమా ? అన అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. మండలంలో తరచూ లీకేజీలు జరుగుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా లీకేజీలు అరికట్టాలని కోరుతున్నారు.



అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక



శివాలయ పునర్ నిర్మాణ భూమి

నవతెలంగాణ-దామెర

దామెర మండలం పసరుగొండ గ్రామంలో కాకతీయుల కాలంనాటి పురాతన శివాలయ పునర్ నిర్మాణ భూమి పూజ మహోత్సవం ఆదివారం జరిగింది. పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి హాజరై మాట్లాడారు. ఆలయ పునర్ నిర్మాణంలో గ్రామస్తులు అందరూ భాగస్వాములు కావాలని కోరారు . ఆలయ నిర్మాణానికి తన వంతు సహకారం చేస్తానని తెలిపారు. ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు మండల అధ్యక్షుడు గండు రామకృష్ణ, వైస్ఎంపీపీ జాకీర్ అలీ, మార్కెట్ వైస్ చైర్మన్ గజ్జి విష్ణ సర్పంచ్ మేడిపల్లి సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

నేటి నుండి రేవంత్‌రెడ్డి పాదయాత్ర

- మేడారం నుండి హాత్ సే హాత్ జోడో
- పస్రాలో పది వేల మందితో కార్నర్ మీటింగ్

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి



రాహుల్‌గాంధీ భారత జోడో పాదయాత్ర సందేశాన్ని గ్రామగ్రామాన తీసుకువెళ్లడానికి 'హాత్ సే హాత్ జోడో' అభియాన్ పాదయాత్రను రెండు నెలలపాటు నిర్వహించాలని టీపీసీసీ నిర్ణయించింది. ఈ మేరకు సోమవారం ములుగు జిల్లాలోని తాడ్వాయి మండలం మేడారం సమ్మక్క-సారలమ్మ గద్దెల నుండి టిపిసిసి అధ్యక్షులు, ఎంపి రేవంత్‌రెడ్డి పాదయాత్రను ప్రారంభించనున్నారు. మొదటి రోజు ములుగు నియోజకవర్గం, రెండోరోజు భూపాలపల్లి నియోజకవర్గంలోని గణపురం మండలంలో పలు గ్రామాల మీదుగా తిరిగి ములుగు నియోజకవర్గానికి చేరుతుంది. ములుగు నియోజకవర్గం పాదయాత్ర ముగిశాక నర్సంపేట, మహబూబాబాద్, డోర్నకల్, పినపాక, ఇల్లందు నియోజకవర్గాల మీదుగా భద్రాచలం నియోజకవర్గం వరకు పాదయాత్ర కొనసాగుతుంది. తొలిదశలో మహబూబాబాద్ నియోజకవర్గంలో రేవంత్‌రెడ్డి పాదయాత్ర జరుగనుండడంతో 8 నియోజకవర్గాల్లో పాదయాత్రను విజయవంతం చేయడానికి అన్ని ఏర్పాట్లు చేశారు. ములుగు ఎమ్మెల్యే, సీనియర్ కాంగ్రెస్ నేత సీతక్క అన్ని తానై ఏర్పాట్లు పూర్తి చేశారు. తొలిరోజు పస్రాలో జరిగే కార్నర్ సమావేశానికి 10 వేల మందికిపైగా జన సమీకరణ చేయనున్నారు. మహబూబాబాద్ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని నియోజకవర్గ నేతలంతా పాదయాత్ర ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. పాదయాత్రను విజయవంతం చేసి పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నింపే ప్రయత్నాలు సాగుతున్నాయి. టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి రాహుల్‌గాంధీ భారత జోడో యాత్ర సందేశాన్ని గ్రామాల్లోకి తీసుకువెళ్లడానికి రెండు నెలలపాటు 'హాత్ సే హాత్ జోడో' అభియాన్‌లో భాగంగా సోమవారం ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం సమ్మక్క-సారలమ్మ గద్దెల నుండి 'హాత్ సే హాత్ జోడో' పాదయాత్రను టిపిసిసి రేవంత్‌రెడ్డి ప్రారంభించనున్నారు. ఈ మేరకు ములుగు ఎమ్మెల్యే, ఆలిండియా మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సీతక్క అన్ని ఏర్పాట్లు చేశారు. ఉదయం 8.00 గంటలకు రేవంత్‌రెడ్డి హైద్రాబాద్‌లోని తన నివాసంలో బయలుదేరి వరంగల్ హైవే మీదుగా మేడారం చేరుకుంటారు. ములుగు గట్టమ్మ, సాయిబాబా దేవాలయాల్లోనూ ఆయన పూజలు చేస్తారు. ఉదయం 11.00 గంటలకు మేడారం గ్రామానికి చేరుకొని సమ్మక్క-సారలమ్మలకు మొక్కుకుంటారు. అనంతరం మధ్యాహ్నం 12.00 గంటలకు 'హాత్ సే హాత్ జోడో' పాదయాత్ర ప్రారంభమవుతుంది. మేడారం నుండి కొత్తూరు, నార్లాపూర్, ప్రాజెక్టునగర్ వరకు యాత్ర సాగుతుంది. ప్రాజెక్టునగర్‌లో భోజన విరామం వుంటుంది. మధ్యాహ్నం 2.30 గంటలకు ప్రాజెక్టునగర్‌లో పాదయాత్ర ప్రారంభమవుతుంది. సాయంత్రం 4.30 గంటలకు గోవిందరావుపేట మండలం పస్రాకు పాదయాత్ర చేరుకుంటుంది. టీ విరామం ముగిశాక పస్రా జంక్షన్‌లో సాయంత్రం 5.00 గంటలకు కార్నర్ మీటింగ్ నిర్వహించనున్నారు. తిరిగి సాయంత్రం 6.00 గంటలకు పస్రా నుండి పాదయాత్ర ప్రారంభమవుతుంది. గోవిందరావుపేట, చల్వాయి, మచ్చాపూర్, జవహర్‌నగర్, జంగాలపల్లి క్రాస్ రోడ్డు, ఇంచర్ల, వెంకటాపూర్ క్రాస్ రోడ్డు మీదుగా పాలంపేటకు చేరుకుంటుంది. రాత్రి 8.00 గంటలకు పాలంపేటకు చేరుకొని అక్కడే బస చేస్తారు. మంగళవారం ఉదయం 8.00 గంటలకు రామప్ప దేవాలయంలో రుద్రేశ్వరుడికి పూజలు నిర్వహించి 8.30 గంటలకు పాదయాత్రను ప్రారంభిస్తారు. పాలంపేట నుండి రామాంజాపూర్, చెంచు కాలనీ, నారాయణగిరి మీదుగా భూపాలపల్లి జిల్లా గణపురం మండలం బుద్దారం గ్రామానికి చేరుకుంటుంది. బుద్దారం గ్రామంలో మధ్యాహ్న భోజనం చేస్తారు. మధ్యాహ్నం 3.00 గంటలకు బుద్దారం గ్రామం నుండి పాదయాత్ర ప్రారంభమై కేశవాపూర్, నర్సాపూర్, బందారుపల్లి మీదుగా ములుగు జిల్లా కేంద్రానికి చేరుకుంటుంది. సాయంత్రం 6.00 గంటలకు ములుగు జిల్లాకేంద్రంలోని గాంధీపార్క్ వద్ద కార్నర్ మీటింగ్‌ను ఏర్పాటు చేశారు.

మహబూబాబాద్ పార్లమెంటు నియోజకవర్గంలో..

రేవంత్‌రెడ్డి 'హాత్ సే హాత్ జోడో' పాదయాత్ర ములుగు నియోజకవర్గం నుండి నర్సంపేట, మహబూబాబాద్, డోర్నకల్, పినపాక, ఇల్లందు నియోజకవర్గాల మీదుగా భద్రాచలం వరకు సాగనుంది. తొలిదశలో రేవంత్‌రెడ్డి పాదయాత్ర మహబూబాబాద్ పార్లమెంటు నియోజకవర్గంపై దృష్టి కేంద్రీకరించడంతో నియోజకవర్గ నేతలు వచ్చే ఎన్నికల్లో పార్టీ టికెట్ ఆశిస్తున్న నేతలంతా పాదయాత్ర విజయవంతానికి పార్టీ శ్రేణులతో సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఈ పాదయాత్రలోనే తమకంటూ ఒక ఇమేజీని తెచ్చుకోవాలని, ఇదే క్రమంలో వచ్చే ఎన్నికల్లో తనకే పార్టీ టికెట్ అనే విషయం రూఢీ అయ్యేలా చూసు కోవాలని ఆశావహులు తీవ్రంగా శ్రమించే అవకాశాలు న్నాయి. పార్టీ శ్రేణుల్లో జోష్ నింపేలా ఈ పాదయాత్ర జరుగనుంది. దీని నుండి పార్టీ కార్యక్రమాలను ఆయా నియోజకవర్గాల్లో ముమ్మరం చేసి ఎన్నికలకు సమాయత్తం కావాలని టిపిసిసి నిర్ణయించింది. నియోజకవర్గ ఆశావహుల పనితీరును కూడా ఈ యాత్రలో అంచనా వేసి తదనుగుణంగా నిర్ణయం తీసుకునే అవకాశాలుండడంతో ఆశావహులంతా నియోజకవర్గాల్లో ఏర్పాట్లు చేసుకుంటున్నారు.



మేడారం మినీ జాతర ముగిసినా ...
భక్త జన సంద్రంగా మేడారం

- మంచె పై నుండి పర్యవేక్షించిన పోలీస్ అధికారులు

నవతెలంగాణ -తాడ్వాయి

మేడారం మినీ జాతర ముగిసింది. అయినప్పటికీ భక్త జన ప్రవాహం మాత్రం కొనసాగుతూనే ఉంది. మేడారం మినీ జాతర 4వతేదీతో ముగిసినప్పటికీ మేడారానికి భక్తులు మాత్రం పోటెత్తుతున్నారు. మేడారం జాతరకు రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుండి రెండు లక్షలకు పైగా భక్తులు తరలి వచ్చారు. ఆదివారం సెలవు దినం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. జంపన్న వాగు వద్ద పుణ్య స్థానాలు ఆచరించి వనదేవతలను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అధిక సంఖ్యలో సందర్శకులు రావడంతో పోలీసులు ఎలాంటి అసాంఘిక సంఘటనలు జరగకుండా మేడారంలో కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. ములుగు జిల్లా ఎస్పీ గౌస్ ఆలం, అడిషనల్ ఎస్పీ సదానందం, ములుగు సిసిఎస్ సిఐ రవీందర్, స్థానిక ఎస్సై వెంకటేశ్వరరావు కలిసి మేడారంలోని ఎండోమెంట్ ప్రాంగణంలో గల మంచేపై నుండి పర్యవేక్షించారు. గద్దెల ప్రాంగణంలో తొక్కిసలాట జరగకుండా చర్యలు తీసుకున్నారు. ములుగు జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు తీసుకున్న గౌస్ ఆలం ములుగు జిల్లాలో జరుగుతున్న మొట్టమొదటి మినీ జాతరను ములుగు జిల్లా పోలీస్ యంత్రాంగంతో కలిసి విజయవంతం చేసిన ఘనత ఆయనకే దక్కిందని పూజారులు, ఎండోమెంట్ అధికారులు హర్షం వ్యక్తం చేశారు.



రేవంత్‌రెడ్డిని విమర్శించేస్థాయి, అర్హత సతీష్‌రెడ్డికి లేదు : కిసాన్ కాంగ్రెస్

నవతెలంగాణ-ములుగు

టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిని విమర్శించే స్థాయి, అర్హత రెడ్కో చైర్మన్ సతీష్‌రెడ్డికి లేదని కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్‌గౌడ్ ఎద్దేవా చేశారు. ఆదివారం ములుగు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో రాజేందర్‌గౌడ్ మాట్లాడుతూ... హాత్ సే హాత్ జోడో యాత్ర ప్రారంభోత్సవ కార్యక్రమం మేడారం వనదేవతల ఆశీర్వాదంతో ముందుకు సాగాలనుకుంటున్న రేవంత్ రెడ్డిని సతీష్‌రెడ్డి విమర్శించడం సిగ్గుచేటన్నారు. ఈ దేశానికి స్వాతంత్ర్యం తెచ్చింది, మనకు రాష్ట్రాన్ని ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. ములుగు జిల్లాకు గిరిజన యూనివర్సిటీ కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేస్తే ఇంత వరకు గిరిజన యూనివర్సిటీకి భూమి కేటాయించిన ఇప్పటివరకు, అతిగతీ లేదని గల్లీలో కుస్తీ ఢిల్లీలో దోస్తీ అన్నట్లు ఉందన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేసి రైతులకు ఉచిత విద్యుత్, లక్ష రూపాయల ఋణమాఫీ, పంట రుణాలు ఇచ్చి వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేసింది కాంగ్రెస్ పార్టీ అన్నారు. ములుగు జిల్లాలో దేవాదుల ప్రాజెక్టు కట్టి సాగునీటిని అందించి వ్యవసాయ రంగాన్ని అబివృద్ధి చేసింది కాంగ్రెస్ అన్నారు. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆపార్టీలోకి వెళ్లి ఫ్లెక్సీలు కట్టుకుని బతికే సతీష్‌కు రేవంత్ రెడ్డిని విమర్శించే హక్కు లేదన్నారు. ప్రజా సమస్యలపై గళాన్ని విప్పుతూ, పోరాటమే ధ్యేయంగా రేవంత్ ముందుకు సాగుతున్నారని అన్నారు. ఇంకోసారి రేవంత్ రెడ్డి గురించి అసత్య ప్రచారాలు చేసినా, అవమానకర వ్యాఖ్యలు చేసిన ఊరుకునే ప్రసక్తి లేదని అన్నారు. యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవి, చందర్,మండల ఎండీ చాంద్ పాషా, వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ఆకు తోట చంద్ర మౌళి,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మట్టే వాడ తిరుపతి, సహకార సంఘం డైరెక్టర్ అడ్వకేట్ సారంగపాణి తదితరులు పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డి పాదయాత్ర జయప్రదం చేయాలి

- పీఏసీఎస్ చైర్మన్ పన్నాల ఎల్లారెడ్డి

నవతెలంగాణ-గోవిందరావుపేట



వీర వనితలు మేడారం సమ్మక్క సారలమ్మన ఆశీర్వాదంతో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర రథసారథి రేవంత్ రెడ్డి చేపట్టిన పాదయాత్రను జయప్రదం చేయాలని పీఏసీఎస్ చైర్మన్ పన్నాల ఎల్లారెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని కర్లపల్లి లక్ష్మీపురం అమతండా మొద్దులగూడెం గ్రామాల్లో కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సీతారాం నాయక్ ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఎల్లారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు. ప్రస్తుత పాలక పార్టీకి నూకలు చెల్లిపోయాయని అన్నారు. రేవంత్ రెడ్డి సారధ్యంలో కాంగ్రెస్ పార్టీ నూతన జవసత్వాలను నింపుకొని రాబోయే ఎన్నికల్లో ఢీకొనేందుకు సిద్ధంగా ఉందని అన్నారు. పాదయాత్రను జయప్రదం చేసేందుకు పార్టీ నాయకులు కార్యకర్తలు పూర్తిస్థాయిలో కార్యోన్ముఖులు కవాలని అన్నారు. సాధారణ సర్పంచ్ స్థాయిలో ఉండి రాష్ట్రస్థాయి ముఖ్య నాయకుడిని విమర్శించొద్దనే జ్ఞానం లేక పోవడం దురదృష్టకరం అన్నారు. పాదయాత్రను జయప్రదం చేయడంలో పార్టీ నేతలు, నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ఎస్‌సి సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి సుధాకర్, కుర్సం కన్నయ్య, చింత క్రాంతి, బద్దం లింగారెడ్డి, కాడబోయిన రవి, తండా రవి, బర్ల సమ్మిరెడ్డి, బర్ల కిరణ్, గాంధర్ల బాబు, బాలరాజు, రతన్, లక్ష్మీనారాయణ, తండా కష్ట తదితర నాయకులు పాల్గొన్నారు.

కళాకారుల జిల్లా నూతన కమిటీ ఎన్నిక

- అధ్యక్షులు గోల్కొండ బుచ్చన్న

నవతెలంగాణ - ములుగు

ములుగు జిల్లా కళాకారులు మహర్షి కళాశాల ప్రాంగణంలో ఆదివారం నూతన కమిటీని ఎన్నుకొన్నారు. కళాకారుల కమిటీ జిల్లా అధ్యక్షునిగా గోల్కొండ బుచ్చన్న, ఉపాధ్యక్షులుగా అజ్మీరా వెంకట్రాం, ప్రధాన కార్యదర్శిగా వావిలాల రాంబాబు, కోశాధికారిగా ఐలి నాగరాజు, ప్రచార కార్యదర్శులుగా రాగుల శంకర్ ,మోతె రమేష్, సహాయ కార్యదర్శులుగా ఈశ్వర్ ప్రసాద్, సుంచు రాజేందర్, గౌరవ సలహాదారులు రామంచి రాణా ప్రతాప్, పోరిక సామ్యూల్ నాయక్,ఎండి రహీముద్దీన్ ,మార్త రవి ,బుసిగొండ రవీందర్, సోమ వెంకటస్వామి తదితరులతో నూతన కమిటీ నిర్మాణం చేశారు.





రాష్ట్రం అప్పుల పాలైంది : వైఎస్ షర్మిల

నవతెలంగాణ-వరంగల్/హన్మకొండ

కేసీ ఆర్ పాలనలో రాష్ట్ర అప్పుల పాలు అయిందని వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. వరంగల్ జిల్లా నక్కలపల్లి నుండి శంభునిపేట ఎస్వీఎన్ రోడ్ కాకతీయ టాకీస్ ఎంజీఎం నుండి ములుగు రోడ్డు వరకు షర్మిల చేపట్టిన ప్రజా ప్రస్థానం పాదయాత్ర కొన సాగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేసీ ఆర్ బిడ్డ కవిత లిక్కర్ స్కామ్‌లో ఉన్నారని, ఆయన వారసుడు కేటీఆర్ రియల్ ఎస్టేట్ దందాలో బిజీగా ఉన్నారని అన్నారు. కేసీఆర్ తెలంగాణ ప్రజలను ఇంకా మోసం చేయాలని చూస్తున్నారని అన్నారు. తెలంగాణ ప్రజలకు అన్ని విషయాలలో అవగాహన వచ్చిందని కచ్చితంగా కేసీ ఆర్ కుటుంబ పాలనకు చరమ గీతం పాడే రోజు దగ్గర్లోనే ఉన్నాయన్నారు. ఎన్నికల్లో ప్రజలకు హామీలు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా మోసం చేశారని అన్నారు.రైతులకు రుణమాఫీ ఇస్తానని మోసం చేసాడన్నారు. కేసీ ఆర్ కుటుంబం లో మాత్రమే 5 ఉద్యోగాలు ఉన్నాయని, రాష్ట్రంలో ఉద్యోగాలు లేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రుణాలు మాఫీ కాక ఆత్మహత్యలు చేసుకుంటుంటే వాళ్ళు కుటుంబ సభ్యులు కారా అని అన్నారు. ఇప్పటికైనా హామీలను నిలబెట్టుకోవాలని అన్నారు. రాష్ట్రంలో రుణమాఫీ ఎందుకు చేయలేదో చెప్పాలన్నారు. ఇదే వరంగల్ జిల్లాలో లక్షల ఎకరాలలో పంట నష్టం జరిగిందన, రాష్ట్రంలో ఎక్కడ కూడా పంట నష్ట పరిహారం అందలేదలేదన్నారు. స్వరాష్ట్రంలో ఒక్క నోటిఫికేషన్ ఇచ్చి ఇంకా భర్తీ చేయలేదని మండి పడ్డారు. షర్మిల అధికారంలోకి రాగానే అన్నిరంగాల వారిని అభివృద్ధి చేస్తానన్నారు.

ప్రజలకు ఇచ్చిన హామీలు విస్మరించిన కేసీఆర్

ప్రజలకు ఇచ్చిన హామీలు విస్మరించి స్వంత ఆస్తులు కూడ బెట్టడంలో కేసీఆర్ కుటుంబం బిజీగా మారిందని వైఎస్సార్‌టీపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ధ్వజమెత్తారు. ప్రజా ప్రస్థాన పాదయాత్రలో భాగంగా ఆదివారం హనుమకొండ జిల్లాలో పర్యటించి ఆమె ప్రసంగించారు. వైఎస్ హయాంలో ప్రజా సంక్షేమ పథకాలైన ఆరోగ్యశ్రీ, 108, రైతులకు ఉచిత కరెంటు ,ఏకకాలంలో రైతుల రుణమాఫీ,ఫీజు రీయింబర్స్మెంట్ లాంటి అనేక పథకాలు తీసుకొచ్చారన్నారు. అలాంటి తెలంగాణలో అనేక దొంగ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కేసీఆర్ సొంత ఆస్తులుకూడాపెట్టుకునేందుకు పనిచేస్తున్నారన్నారు. పేద ప్రజలకు అండగా ఉంటామని తెలిపారు. బీఆర్ఎస్ అంటే బార్ అండ్ రెస్టారెంట్ పార్టీగా మారిందని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి చల్లా అమరేందర్ రెడ్డి, ఏపూరి సోమన్న, వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు నడెం శాంతి కుమార్, హనంకొండ పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జ్ కౌటిల్ రెడ్డి, అప్పం కిషన్ తదితరులు పాల్గొన్నారు.



రేవంత్ రెడ్డి పాదయాత్ర విజయవంతం చేయాలి

నవతెలంగాణ- తాడ్వాయి

టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్న హాత్ సే హాత్ జూడో యాత్ర నేడు మేడారం సమ్మక్క సారలమ్మ సన్నిధానం నుంచి ప్రారంభిస్తారని, మండలంలోని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, మేధావులు, మహిళలు, శ్రామికులు, కార్మికులు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. తాడ్వా యి మండల అధ్యక్షుడు జాలపు అనంతరెడ్డి, మాజీ జెడ్పిటిసి బొల్లు విజయ దేవేందర్, పిఎసిఎస్ చైర్మన్ పులి సంపత్ గౌడ్ ఆధ్వర్యంలో ఆదవారం మండల వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు విస్తృత ప్రచారం నిర్వహించారు. మండలంలోని 18 గ్రామపంచాయతీల్లో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రెండు లక్షల రుణమాఫీ ఒకటేసారి జరుగుతుందని, ధరణిని రద్దు చేస్తామని, రైతులకు, విద్యార్థులకు, మేధావులకు, ఉద్యోగస్తులకు రైతు కూలీలకు, శ్రామికులకు, కార్మికులకు, కర్షకులకు సబ్బండ వర్గాలకు అందరికీ సమన్యాయం జరుగుతుందని వారన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారమే ధ్యేయంగా సీతక్క ఆదేశాల మేరకు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు.

వాహనాల తనిఖీలు

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ మండలంబొమ్మపూర్ క్రాస్‌రోడ్డు వద్ద ఆదివారం సిఆర్పిఎఫ్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా సరైన ధ్రువ పత్రాలు లేని వాహనదారులకు జరిమానా విధించారు. అనుమానితులను ప్రశ్నించి వదిలిపెట్టారు.



డయాలసిస్ సెంటర్ ప్రారంభం ఏర్పాట్లు ఏవీ ?

నవతెలంగాణ-మహాదేవపూర్

మహదేవపూర్ మండల కేంద్రంలోని ఆసుపత్రికి దయాలసిస్ సెంటర్ మంజూరు చేయించారని, ప్రారంభానికి ఏర్పాట్లు ఎందుకు చేయించలేదని బీఆర్ఎస్ నియోజకవర్గ మహిళా ఇన్‌చార్జి కేదారి గీతాబాయి, సర్పంచ్ శ్రీపతి బాబు, కాటారం మార్కెట్ కమిటీ చైర్మన్ పెండ్యాల మమత,ఆన్కారి ప్రకాష్ ప్రశ్నించారు. ఆదివారం మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ ఆవరణలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడారు. బడుగు బలహీన వర్గాల ప్రజల ఆర్థిక పరిస్థితులు తెలిసిన వారు ప్రజల ఆరోగ్యాన్ని ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. జెడ్పీ చైర్ పర్సన్ మంజూరు చేయించిన డయాలసిస్ సెంటర్ ను సోషల్ మీడియాలో పత్రికల్లో ప్రకటించిన ఎమ్మెల్యే శ్రీధర్ బాబు దానికి సంబంధించి ఏర్పాట్లను పరిశీలించకుండా ఆసుపత్రి చైర్మన్‌గా బాధ్యతలను విస్మరించారని అన్నారు. పుట్ట మధు చేసిన అభివృద్ధిని ఓర్వలేకే మాట్లాడుతున్నారని అన్నారు. శాసనసభలో దామరకుంట పంపిన అన్నారం లో లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కావాలని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. పంకెన, కుంట్లం వద్ద వాగులలో మోటర్లు ఇప్పటికీ తుప్పు పట్టి అవసరానికి రాకుండా చెడిపోయాయని అన్నారు చిన్న కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా వేసిన పైపులైను పూర్తి చేయ లేకపోయారని దానికి సంబంధించి ఫారెస్ట్ క్లియరెన్స్ తెప్పించిన ఘనత తమ నాయకునిదే అన్నారు. ఉపసర్పంచ్ సల్మాన్ ఖాన్,టిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు లింగాల రామయ్య, యువజన అధ్యక్షుడు అలీం ఖాన్, పట్టణ అధ్యక్షుడు రేవెల్లి రాజశేఖర్, జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ వెన్నంపల్లి మహేష్ నాయకులు ఆన్కారి ప్రకాష్, పెండ్యాల మనోహర్ తదితరులు పాల్గొన్నారు



గుడికి విరాళం అందజేత

నవతెలంగాణ -మహాముత్తారం

భూపాలపల్లి జిల్లాలో ముదిరాజ్‌లు నిర్మిస్తున్న పెద్దమ్మగుడి నిర్మాణానికి ముదిరాజ్ మహాసభ జిల్లా యువత అధ్యక్షులు అట్టెంరమేష్ ముదిరాజ్ రూ.5వేలు విరాళంగా ఆదివారరం ముదిరాజ్ సంఘం నాయకులకు అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ.. ముదిరాజ్‌లు ఐక్యంగా ఉండి పెద్దమ్మ గుడి తో పాటు ముదిరాజ్ ఫంక్షన్ హాల్ కూడా కట్టుకొవాలని అన్నారు. రాబోయే రోజుల్లో ఐక్యంగా సామాజికంగా, రాజకీయంగా ఆర్థికంగా రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ అధ్యక్షులు తూటి దేవేందర్, జిల్లా నాయకులు జోరు ఈశ్వర్, జోరు వెంకటేశ్వర్లు, చొప్పరి గటయ్య ముదిరాజ్ కులపెద్దలు, మత్స్యకార సభ్యులు పాల్గొన్నారు.



జరగిరి దేవాలయ నిర్మాణానికి భూమి పూజ

నవతెలంగాణ -మహాదేవపూర్

మండల కేంద్రంలో మేర కుల సంఘం మండల అధ్యక్షులు కొక్కు రమేష్ ఆధ్వర్యంలో ఆదివారం జరగిరి శంకర దాసమయ్య దేవాలయం నిర్మాణానికి సర్పంచ్ శ్రీపతిబాపు భూమి పూజ చేశారు. మేర కుల సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు గట్ల రమేష్ ఆలయ నిర్మాణానికి తొలి విరాళంగా రూ.11,116 అందజేశారు. ఈ సంకల్ప దీక్షకు కంకణం బద్దులమై పనిచేద్దామని సర్పంచ్ శ్రీపతిబాపు అన్నారు. దేవాలయం నిర్మాణ పనుల్లో తమవంతు సహాయం చేస్తామన్నారు. సంఘ భవనానికి స్లాబు వేసేందుకు రూ.2.5లక్షలు గ్రామ పంచాయతీ నిధులు అందజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ గుడాల అరుణ శ్రీనివాస్,మేర కుల సంఘం మండల ప్రధాన కార్యదర్శి అడుప రాజా రమణయ్య, గౌరవ అధ్యక్షులు కొక్కు శ్రీనివాస్,ఉపాధ్యక్షులు కొక్కు మధూకర్, కోశాధికారి రాజయ్య, సంఘం కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పని చేయాలి

- పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మదుకర్

నవతెలంగాణ-మల్హర్‌రావు

ప్రతి బీఆర్ఎస్ కార్యకర్త సైనికుడిలా పని చేయాలని బీఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇన్‌చార్జి, పెద్దపల్లి జెడ్పి చైర్మన్ పుట్ట మదుకర్ పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని నాచారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఆకుల సమ్మయ్య, కుసుమ లక్ష్మన్, ఎడ్ల భిక్షపతి, పెద్ది శ్రీను,మొర్రి కుమార్, పవన్, ఉప్పు వహముద్రంతోపాటు సర్పంచ్ కాసాని రామయ్య ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి చైర్మన్ కండువాలు కప్పి సాధారణంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మధు మాట్లాడారు ప్రతి కార్యకర్త పార్టీ పటిష్ఠతకు కృషి చేయాలన్నారు. ప్రజా సంక్షేమమే బీఆర్ఎస్, సీఎం కేసీఆర్ ధ్యేయన్నారు. అనంతరం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన ఖుజాబి, కన్నూరి కవిత కుటుంబాలను పరామర్శించి, అండగా ఉంటామన్నారు. పీఏసీఎస్ చైర్మన్ ప్రకాష్ రావు, అధ్యక్షుడు రాఘవ రెడ్డి,రైతు బంధు సమితి అధ్యక్షుడు శ్రీనివాసరావు, బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు జాగరి హరీష్, మంథని మార్కెట్ కమిటీ వైస్చైర్మన్ పుట్టపాక శ్రీనివాస్,కొప్పన్ ఆయూబ్ ఖాన్, నాయకులు పాల్గొన్నారు.

జెడ్పీ చైర్మెన్ పుట్ట మధుకు ఘన సన్మానం



బీఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇంచార్జి, పెద్దపల్లి జెడ్పి చైర్మన్ పుట్ట మధుకర్ ఆదివారం మండలంలోని నాచారంతోపాటు పలు పల్లెల్లో విస్తృతంగా పర్యటించి వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కందుగుల రఘుపతి, నక్క శేఖర్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో ఘనంగా సన్మానించారు. ప్రజా నాయకుడు మదన్న ఆధ్వర్యంలో మంథని నియోజకవర్గంను అన్ని విధాలా అభివృద్ధి చెందుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు.

జాతరకు రావాలని ఆహ్వానం

మహాముత్తారం : మహాముత్తారం మండలం బోర్లగూడెంలో జరిగే వనదేవతల జాతరకు రావాలని సర్పంచ్ గంట వనజా కొండల్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామస్తులు పెద్దపల్లి జెడ్పీ చైర్మెన్ పుట్ట మధును కలసి ఆహ్వానమ పత్రం అందజేశారు. ఆయన సానుకూలంగా స్పందించి జాతర అభివృద్ధికి ఆర్థికసహాయం అందజేశారు. ఉపసర్పంచ్ గ్రామశాఖ అధ్యక్షులు చంద్రయ్య యూత్ అధ్యక్షులు, మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, సింగిల్ విండో డైరెక్టర్లు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



గ్రామీణ వైద్యుల సమస్యలపై జగ్గారెడ్డి మాట్లాడటం హర్షణీయం

నవతెలంగాణ-మల్హర్‌రావు

గ్రామీణ వైద్యుల సమస్యలపై కాంగ్రెస్ ఎమ్మెల్యే జగ్గారెడ్డి, జయప్రకాష్ రెడ్డి మాట్లాడటం హర్షణీయమని, ఇందుకు వారికి తెలంగాణ ఆర్ఎంపీ, పిఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని భూపాలపల్లి జిల్లా ఆర్ఎంపీ, పిఎంపీ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు చింతల కుమార్‌యాదవ్, సంయుక్త కార్యదర్శి జంబోజు రవిందర్ పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రమైన తాడిచెర్లలో మండల ఉపాధ్యక్షుడు ముదుతనపల్లి ప్రభాకర్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు పల్లెల్లో నిత్యం అందుబాటులో ఉంటూ నిరుపేదలకు ప్రథమ చికిత్స అందిస్తున్న ఆర్ఎంపీ, పిఎంపీ వైద్యులకు ప్రభుత్వం పారా మెడికల్ శిక్షణ తరగతులు నిర్వహించి, సర్టిఫికేట్స్ ఇవ్వాలని జగ్గారెడ్డి డిమాండ్ చేయడంపై హర్షం వ్యక్తం చేశారు. ఎన్నికల వచ్చినప్పుడుల్లా గ్రామీణ వైద్యులకు శిక్షణ తరగతులు నిర్వహిస్తాం, అర్హులైన వారికి సర్టిఫికెట్లు అందజేసి ఉపాధి భరోసా కల్పిస్తామని కేసీఆర్ ప్రభుత్వం చెప్పడం పరిపాటిగా మారిందని ఎద్దేవా చేశారు. గ్రామీణ వైద్యులకు ఇచ్చిన మాట నిలుపుకోవాలని విజ్ఞప్తి చేశారు. గ్రామీణ వైద్యులు లింగన్నపేట శ్రీదర్, బండి సుధాకర్, రాజయ్య,గడ్డం వేణు,అజిమ్ పాల్గొన్నారు.

రోడ్డు ధ్వంసం చేసిన వ్యక్తి పై పిర్యాదు

నవతెలంగాణ- వేలేరు

మండలం లోని గుండ్లసాగర్ గ్రామంలో ఉపాధి హామీలో భాగంగా నిర్మించిన మట్టి రోడ్డును తవ్వి అక్రమంగా మట్టిని తరలించిన వ్యక్తిపై ఉన్నతా ధికారులకు పిర్యాదు చేసినట్లు సర్పంచ్ గాదె ధర్మారెడ్డి తెలిపారు. గ్రామంలోని హనుమాన్ ఆలయం నుండి జీపీ నర్సరీ వరకు 2021-22లో ఉపాధి హామీ నిధుల నుండి మట్టి రోడ్డు పోసినట్లు తెలిపారు. గ్రామానికి చెందిన గాదె వాసుదేవరెడ్డి రోడ్డు మట్టిని తవ్వి ఆమర ఇంటి నిర్మాణ పనులకు వాడుకున్నట్లు తెలిపారు. దీంతో రోడ్డుపై భారీ గుంతలు ఏర్పడి వ్యవసాయ బావుల వద్దకు వెళ్ళే రైతులు ఇబ్బందులు పడుతున్నారని, అతనిపై చర్యలు తీసుకోవాలని డీఆర్డీఓ, కాజీపేట ఏసీపీ, స్థానిక ఎస్సైలకు లేఖ రాసినట్లు తెలిపారు.

కేంద్రం నిధులతోనే గ్రామాల అభివృద్ధి : ఈటల

నవతెలంగాణ - నడికూడ

కేంద్రం నిధులతోనే గ్రామాల అభివృద్ధి జరుగుతున్నాయని రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి వస్తుందని ప్రజలు బిజెపి వైపు చూస్తున్నారని హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ అన్నారు. ఆదివారం మండలంలోని కౌకొండ గ్రామంలో ఇటీవల వివాహం జరిగిన డాక్టర్ ఈర్ల రాకేష్ దంపతులను ఆశీర్వదించారు. అనంతరం కౌకొండ ఉపసర్పంచ్ ముక్కెర సురేష్ తల్లి ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి చిత్రపటానికి పూల నివాళులర్పించారు. బిజెపి జాతీయ కౌన్సిల్ మెంబర్ మేకల రాజవీరు, సర్వాపూర్ గ్రామ ఉపసర్పంచ్ దండు సురేష్, జిల్లా నాయకులు ముక్కెర రాకేష్, గ్రామ శాఖ అధ్యక్షులు ముక్కెర అశోక్ పాల్గొన్నారు.



ఘనంగా 'ఏకశిల' వార్షికోత్సవ వేడుకలు

నవతెలంగాణ - హన్మకొండ

హనుమకొండ ఏకశిలా జూనియర్ కళాశాల వార్షికోత్సవ వేడుకలు ఆదివారం కళాశాల ఆవరణలో ఘనంగా జరిగాయి. సభ అధ్యక్షులు ఏకశిలా విద్యాసంస్థల చైర్మన్ గౌరు తిరుపతిరెడ్డితోకలిసి నిట్ డైరెక్టర్ ఎన్వి రమణారావు, ఎస్ ఆర్ చైర్మన్ వరదారెడ్డి హాజరయ్యారు. వేడుకలను ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం విద్యార్థుల సంస్కృతిక కార్యక్రమాలు ఆహుతుల్ని అలరించాయి. అనంతరం రమణ రావు మాట్లాడుతూ ఇంటర్మీడియట్ దశ విద్యార్థులకు కీలకమన్నారు. పాజిటివ్ దృక్పథంతో పయనించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. మారు తున్న ప్రపంచానికి అనుగుణంగా గమ్యాన్ని మార్చుకుంటూ ఎప్పటికప్పుడు కొత్త విషయాల పట్ల అవగాహన పెంపొందించుకోవాలన్నారు. అధ్యాపకులు విద్యార్థులలో నైపుణ్యాలను వెలికి తీసి వారిని ఆయా రంగాల్లో ప్రోత్సహించాలని తెలిపారు. ఇందుకు అహర్నిశలు కృషి చేస్తున్న ఏకశిల విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ గౌరు తిరుపతి రెడ్డిని అభినందించారు. ఎస్సార్ విద్యాసంస్థల చైర్మన్ వరదా రెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తమ తల్లిదండ్రులు సమాజంలో గర్వపడే స్థాయిలో ఎదగాలన్నారు. విద్యార్థులు సక్రమ మార్గంలో వెళ్లేటట్లు చూడడం అధ్యాపకుల బాధ్యత అన్నారు. ఏకశిలా విద్యాసంస్థల చైర్మన్ గౌరు తిరుపతి రెడ్డి మాట్లాడుతూ ఏకశిల విద్యాసంస్థలలో అత్యుత్తమైన బోధనతోపాటు అద్భుతమైన సౌకర్యాలు కలిస్తున్నామన్నారు. విద్యార్థులను అత్యుత్తమ ప్రతిభావంతులుగా తీర్చిదిద్దడంలో కృషి చేస్తున్నామని తెలిపారు. ఇంటర్ ప్రథమ సవంత్సరంలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ద్వితీయ సవంత్సరంలో ఉచిత విద్య అందిస్తామని ప్రకటించారు. 2021-22లో రాష్ట్రస్థాయిలో మార్కులు సాధించిన విద్యార్థులను షీల్డ్‌లతో అభినందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్స్ బేతి కొండల్ రెడ్డి , గౌరు సువిజారెడ్డి , శ్రీ ముచ్చ జితేందర్ రెడ్డి , కళాశాల ప్రిన్సిపాల్స్ తిరుపతిరెడ్డి, సుధాకర్ రెడ్డి, రాజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



అన్నదానం మహాదానం

నవతెలంగాణ-సుబేదారి

అన్నదానం మహదానం అని శ్రీమాత స్వచ్ఛంద సేవా సంస్థ వరంగల్ జిల్లా అధ్యక్షురాలు అన్నారు. ఆదివారం శ్రీమాతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో వరంగల్ ఆటోనగర్ కొత్తవాడ లూయిస్ అంధుల పాఠశాలలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు అధ్యక్షురాలు ముద్దసాని మల్లిక, ప్రధాన కార్యదర్శి నన్నపనేని సంజీవరావు, కొత్త గట్టు కళ, సిరబోయిన సరోజన, బోయిన సుభద్ర ,ఎలగందుల రమేష్ తదితరులు పాల్గొని అన్నదాన కార్యక్రమం జయప్రదం చేసినారు.

పూర్వ విద్యార్థుల దాతృత్వం

నవతెలంగాణ - శాయంపేట



తమతో పాటు చదువుకున్న చిన్ననాటి మిత్రుడు రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆర్థిక కష్టాలతో కొట్టుమిట్టాడు తున్నాడు. విషయం తెలుసుకున్న మిత్రులు 50 వేలు నగదు అందజేసి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. వివరాల్లోకి వెళితే... మండలంలోని వసంతపూర్ గ్రామానికి చెందిన మంద రాములు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగాయాల పాలై శస్త్ర చికిత్స చేయించుకున్నాడు. అతని ఆర్థిక పరిస్థితి తెలుసుకున్న 2010 లో గంగిరేణి గూడెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు 50 వేలు నగదు జమ చేశారు. ఆదివారం వారు సందర్శించి మిత్రుని ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. 50 వేలు నగదు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు లాల్ సింగ్, గుగులోతు కృష్ణ, ఎండి సాబుద్దిన్, నాగరాజు, శ్యామ్, సందీప్, శివరాజు, వినోద్, వినయ్, ప్రకాష్, కృష్ణంరాజు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు బావిలో పడి రైతు మృతి

సూరంపేట లో విషాదఛాయలు

నవతెలంగాణ - శాయంపేట



మొక్కజొన్న పంటకు నిర్ందించడానికి వ్యవసాయ బావి వద్దకు వెళ్లిన రైతు విద్యుత్ మోటర్ పైపును సరి చేస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు బావిలో పడి రైతు మరణించినట్లు ఎస్సై ఇమ్మడి వీరభద్రరావు తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం... మండలంలోని సూరంపేట గ్రామానికి చెందిన రైతు కొప్పుల రాజయ్య (56) తనకున్న 6 ఎకరాలలో మొక్కజొన్న పంట సాగు చేశాడు. శనివారం ఉదయం తన భార్య స్వరూపతో కలిసి పంటలకు నీరు పెట్టడానికి వ్యవసాయ భావి వద్దకు వెళ్లాడు. మధ్యాహ్నం మూడు గంటలకు బావిలో నీరు అయిపోవడంతో, విద్యుత్ మోటార్ పైపు సరి చేస్తున్న క్రమంలో ప్రమా దవశాత్తు బావిలో పడిపోయాడు. గమనించిన భార్య స్వరూప కేకలు వేయ డంతో చుట్టుపక్కల రైతులు, సమాచారం తెలుసుకున్న గ్రామస్తులు పెద్ద సంఖ్యలో బావి వద్దకు చేరుకున్నారు. విషయాన్ని స్థానిక పోలీసులకు సమా చారం అందించారు. గ్రామస్తులు బావిలోకి దిగి రాజయ్యను వెలికి తీయగా తలకు బలమైన గాయాలై అప్పటికే మరణించాడు. రాజయ్య కుమారుడు దేవేందర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఇమ్మడి వీరభద్రరావు తెలిపారు. రాజయ్యకు భార్య స్వరూప, ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె కలరు. రైతు రాజయ్య మరణంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

బీజేపీకి ప్రత్యామ్నాయం బీఆర్ఎస్ : చల్లా

నవతెలంగాణ-ఆత్మకూర్(గీసుగొండ)

జాతీయ రాజకీయాల్లో బిజెపి కి ప్రత్యామ్నాయం బీఆర్ఎస్ పార్టీనేనని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు.ఆదివారం గీసుగొండ మండల నాయకులు రడం భరత్ ఆధ్వర్యంలో గీసుగొండ, మనుగొండ, ఏలుకుర్తి, గట్టుకింది పల్లి, రాంపూర్, మచ్చాపూర్, గొర్రెకుంట గ్రామాల నుండి 200 మంది ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి,రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బీఆర్ఎస్‌ను మరింత బలోపేతం చేయడం కోసం ప్రతి కార్యకర్త శక్తివంచన లేకుండా పని చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తను కంటికిరెప్పలా కాపాడుకుంటామని అన్నారు. సీఎం కేసీఆర్ నేతృత్వంలో యువతకు పెద్దపీట వేస్తామని యువకులు ఉరిమే ఉత్సా హంతో పార్టీ అభివృద్ధికి కష్టపడాలని కోరారు. ముఖ్యమంత్రి కేసీఆర్ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులమై బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారాని అన్నారు. ప్రజా సంక్షేమమే ఎజెండాగా బీఆర్ఎస్ ప్రభుత్వం పనిచేస్తుందని ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను,అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. పార్టీలో చేరినవారిలో మంద బాబు, సరోజ,సారవ్వ,లక్ష్మి,సుజాత, బాబు,గొర్రె ప్రభాకర్,దయాకర్,జన్ను రమేష్,నమిండ్ల మామయ్య,గొర్రె రాజు,మంద రాంబాబు,గుండేటి



సమ్మయ్య,మామిండ్ల స్వామి, కుమారస్వామి, ఆంద్రయ్య, గట్టయ్య, యాకయ్య,రాజు,పులి కోర్నేలు,సుజాత,రజిత,అన్నమ్మ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి పోలీస్ ధర్మారావు,నాయకులు రడం భరత్,అల్లం మర్రెడ్డి,సర్పంచులు గొనె మల్లారెడ్డి,గాజర్ల గోపి,డొలే చిన్ని,మామిండ్ల రాజు,నాయకులు మామిండ్ల మానయ్య,కోట ప్రమోద్,జూలూరి లెనిన్ తదితరులు పాల్గొన్నారు.



బడా ఎట్టుబడిదారుల ప్రయోజనం కోసమే కేంద్ర బడ్జెట్ : సీపీఐ

నవతెలంగాణ-ఎల్కతుర్తి

బడా పెట్టుబడిదారుల కోసమే కేంద్ర బడ్జెట్ ఉందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు భాగం హేమంతరావు అన్నారు. మండల కేంద్రంలో రెండవ రోజు కొనసాగుతున్న సీపీఐ శాఖ కార్యదర్శిల రాజకీయ శిక్షణ తరగతులకు ఆదవారం హేమంతరావు హాజరై మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఇల్లు లేని నిరుపేదలకు వెంటనే ఇండ్ల పట్టాలు మంజూరు చేసి ఇండ్ల నిర్మాణం కోసం రూ.5 లక్షల రూపాయలు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఎలక్షన్ల పొత్తులపై తాము ఇప్పటివరకు ఆలోచించలేదని అయినా ఎన్నికల పొత్తులు వేరు ప్రజా ఉద్యమాలు వేరని అన్నారు. బిజెపిని నిలువరించడంలో భాగంగానే, గతంలో బీఆర్ఎస్‌కు మద్దతు ఇవ్వాల్సి వచ్చిందని అన్నారు. బిజెపిపై తమ శాశ్వత అవిశ్రాంత పోరాటం కొనసాగుతుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన..బడ్జెట్లో. తెలంగాణకు అన్యాయం జరిగిందని అన్నారు. తెలంగాణకు రావాల్సిన విభజన హామీలను విస్మరించారని అన్నారు. రైతులు, పేద గ్రామీణ కూలీలు, ఉద్యోగాలు, ద్రవ్యోల్బణం గురించి కూడా కేంద్రం తీరు సరిగ్గా లేదని విమర్శించారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ నిధి జమ లెక్కలపై స్పష్టత లేదని అన్నారు.. అసంఘటిత కార్మిక వర్గానికి సంక్షేమ పథకాల తదితర వాటిని విస్మరించారన్నారు. వివిధ రకాల పన్నులు, జీఎస్టి తదితరవి మధ్యతరగతి వర్గాలకు పెనుభారంగా మారాయన్నారు. దేశం ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయే పరిస్థితులు ఎదురవుతున్నాయన్నారు. ఈ బడ్జెట్‌తో పేదలకు ఒరిగేది ఏమీ లేదన్నారు. శిక్షణా తరగతులలో మానవ సమాజ పరిణామ క్రమంపై నేదునూరు రాజమౌళి, భారతదేశ స్వతంత్ర పోరాటం సిపిఐ పార్టీ పాత్రపై జితేందర్ రెడ్డి బోధించారు. జిల్లా కార్యదర్శి కర్ర బిక్షపతి , శిక్షణ క్లాసులకు ప్రిన్సిపల్ గా ఆదర్ శ్రీనివాస్ , కార్యదర్శిగా మధ్యల ఏల్లేష్ వ్యవహరించారు. మండల కార్యదర్శి ఉట్కూరి రాములు, కర్రే లక్ష్మణ్, మునగాల బిక్షపతి, మంచాల రమాదేవి, మర్రి శ్రీనివాస్, తామర వెంకటరమణ, శంకర్, మనోహర్,తదితరులు పాల్గొన్నారు.

శివరాత్రి బ్రహ్మోత్సవాల 'వాల్ పోస్టర్' ఆవిష్కరణ

నవతెలంగాణ-కాజీపేట

కాజీపేట మండలం మడికొండలోని చారిత్రిక మెట్టుగుట్టపై దక్షిణ కాశీ స్వయంభుగా విలుజలు తున్న మెట్టుగుట్ట మెట్టు రామలింగేశ్వర స్వామి ఆలయంలో శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని నిర్వహించే బ్రహ్మోత్సవాలకు బీఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ నీ, నగర పోలీస్ కమిషనర్ ఏవీ రంగనాథ్‌లను ఆలయ ఈవో భారతి, చైర్మన్ దువ్వ నవీన్ కమిటీ సభ్యులు ఆహ్వాన పత్రికను అందజేశారు. అనంతరం హన్మకొండ ప్రశాంత్ నగర్ లోని ఎమ్మెల్యే నివాసంలో ఆరూరి రమేష్ శివరాత్రి



బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మునిగాల సరోజన, డివిజన్ ప్రెసిడెంట్ వినోద్, డివిజన్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ మారుతి డయాగ్నొస్టిక్ సెంటర్ ప్రారంభం

నవతెలంగాణ -హనంకొండ చౌరస్తా

శ్రీ మారుతి డయాగ్నొస్టిక్స్ ఆధ్వర్యంలో పైరికేర్ డయగ్నోస్టిక్స్ సెంటర్‌ను ఆదివారం ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రాంభించారు డయగ్నొస్టిక్స్ సేవలన ప్రజలందరూ వినియోగించుకోవాలని తెలియజేసారు. శ్రీ మారుతి డయస్నోస్టిక్స్ , థైరోకేర్ ప్రాంచైజీ అజయ, సతీష్ మాట్లాడుతూ నాణ్యమైన వైద్య నిర్ధారణ పరీక్షలను ప్రజలందరికి అందుబాటులో ఉండేలా అందిస్తున్నామని. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 57వ డివిజన్ కార్పోరేటర్ నల్ల స్వరూపారాణి - సుధాకర్ రెడ్డి , జి.ఆర్. యస్



నాయకులు (బి.ఆర్.యస్)రెంటాల కేశవరెడ్డి , బిల్ల సుధీర్ రెడ్డి, అజయ్, అశోక్, కార్తిక్, హర్షత్, క్రాంతి, రమేష్, న్యాలు రాజు మొదలగు ల్యాబ్ టెక్నిషియన్స్ తదితరులు పాల్గొన్నారు.

పలువురికి పరామర్శలు

నవతెలంగాణ - నడికూడ:

మండలంలోని వెంకటేశ్వర్లపల్లి గ్రామంలో ఆదివారం సీనియర్ కాంగ్రెస్ నాయకుడు పెండ్యాల ఇంద్రసేన రెడ్డి తండ్రి పెండ్యాల ఆగారెడ్డి మృతి చెందాడు. కాంగ్రెస్ పార్టీ పరకాల నియోజకవర్గం ఇంచార్జి ఇనగాల వెంకట్రాంరెడ్డి ఆదేశాల మేరకు మండల నాయకులు బాధిత కుటుంబ సభ్యులను కలిసి పరమర్శించారు. మండల అధ్యక్షులు బుర్ర దేవేందర్ గౌడ్, రాయపర్తి ఎంపీటీసీ పర్సం శ్రీలత మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి మలహల్ రావు, యూత్ అధ్యక్షులు మచ్చ సుమన్, గ్రామ పార్టీ అధ్యక్షులు తాళ్ల నవీన్, మండల నాయకులు ఎండి.రజాక్,తదితరులు పాల్గొన్నారు.

మండల రేషన్ డీలర్ల పరామర్శ

మండలంలోని వెంకటేశ్వర్లపల్లి గ్రామ రేషన్ డీలర్ పెండ్యాల ఆగరెడ్డి అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబ సభ్యులను నడికూడ మండల రేషన్ డీలర్లు కలసి పరామర్శించారు. డీలర్ల అధ్యక్షులు గడ్డం సర్వేశం,రేషన్ డీలర్లు శ్రీనివాస్, పద్మనారాయణ, సుమలతరమేష్, తిరుపతి ,కుమార్, పరకాల చెంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది

నవతెలంగాణ-ఆత్మకూర్

ప్రతి ఒక్క కుటుంబ కష్టసుఖాల్లో కాంగ్రెస్ పార్టీ అండగా ఉండి ఆర్థికంగా ఆదుకుంటామని కాంగ్రెస్ పార్టీ పరకాల నియోజకవర్గ ఇంచార్జి ఇనగాల వెంకట్రామ్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని నీరుకుళ్ళ గ్రామంలో ఇటువల గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు ఉడుత ప్రభాకర్ తల్లి సారమ్మ అనారోగ్యంతో మృతి చెందగా ఇనగాల ఆదేశాల మేరకు నీరుకుళ్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు సమ్మాలు కుటుంబాన్ని పరామర్శించి ఇనగాల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సాయం అందించారు. మాజీ సర్పంచ్ ఉడుత మహేందర్ సంగీత,పాక్స్ డైరెక్టర్ ఉడత రాజేందర్, మాజీ అధ్యక్షులు ఎన్నపరెడ్డి నాగరాజు,అర్షం విక్రమ్ గాంధీ, రవి శ్యామ్, రాజు,కీత రాజు, ఆటో యూనియన్ అధ్యక్షులు ఉడత శ్రీనివాస్, మండల మైనార్టీ విభాగం అధ్యక్షులు యం.డి.రఫీ పాల్గొన్నారు.

ఇనగాల ఆశీర్వచానాలు

మండలంలోని శాయంపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ,మండల ప్రధాన కార్యదర్శి కాయిత బిక్షపతి- రాజేశ్వరి దంపతుల పుత్రిక అవిల శారీ ఫంక్షన్‌కు ఆదివారం ఇనగాల వెంకటరామిరెడ్డి



హాజరై చిన్నారిని ఆశీర్వదింఅచరు. గీసుగొండ ఎంపీపీ భీమగాని సౌజన్య,జిల్లా నాయకులూ చాడ కొమురరెడ్డి, జిల్లా ఎస్సి సెల్ వైస్ చైర్మెన్ ధూపాకి సంతోష్,15వ డివిజన్ అధ్యక్షులు ఎలగొండ ప్రవీణ్,కొమ్ము శ్రీకాంత్, కర్ణాకర్, సిటీ నాయకులూ ఓ.రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఇనగాల ను కలసిన కాంగ్రెస్ నాయకులు

పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఇనగాల వెంకట్రామ్ రెడ్డిని హన్మకొండ లోని ఆయన నివాసంలో గీసుగొండ మండలం సింగే తండా గ్రామస్థులు మర్యాదపూర్వకంగా కలిశారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని అన్నారు. రమేష్, రాఘవేంద్ర ,వీరన్న, నరేష్,రమేష్, రాజన్న,తిరుపతి, రాజేశ్వరరావు, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు

వ్యక్తిపై కేసు నమోదు


నవతెలంగాణ-కాజీపేట

పోలీసులపై దురుసుగా ప్రవర్తించి విధులకు ఆటంకపరచి నందుకు వ్యక్తిపై కాజీపేట పోలీసులు కేసు నమోదు చేసిన ఘటన ఆదివారం చోటుచేసుకుంద. సీఐ గట్ల మహేందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... పోలీసులు శనివారం రాత్రి వడ్డేపల్లి రిజిస్ట్రేషన్ కార్యాలయం వద్ద వాహనాలతానికి నిర్వహిస్తుండగా కాజీపేట ప్రశాంత్ నగర్ కి చెందిన బి నాగు నిట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ కారు వెళ్తుండగా పోలీసులు వాహనాన్ని ఆపడానికి ప్రయత్నించారు. అతి వేగంగా ఆపకుండా వెళ్ళగా, అతన్ని వెంబడించి పట్టుకొని వాహన పత్రాలను అడగగా పత్రాలు ఇవ్వనని మద్యం మత్తులో పోలీసులతో వాగ్వాదానికి దిగాడు. పోలీసుల విధులకు ఆటంకపరచి నందుకు సదరు వ్యక్తిపై కేసు నమోదు చేయడం జరిగిందని సీఐ తెలిపారు.

వాహనం ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ - నడికూడ

మండలంలోని ధర్మారం గ్రామంలో ఆదివారం కంఠాత్మకూరు గ్రామానికి చెందిన సామాజి చంద్రమౌళికి ఓ వాహనం ఢీకొనగా తీవ్రగాయాలైన ఘటన ఆదివారం చోటుచేసుకుంది. వవరాల్లోకెళ్తే... పాత ఇనుప సమాన్ బేరానిక టూవీలర్‌పై చంద్రమౌలి వెళ్తున్నాడు. ఈ క్రమంలో ధర్మారం గ్రామంలో వెనుక నుండి ప్రభుత్వ పార్థివ వాహనం ఢీకొనడంతో తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు గమనించి చికిత్స నిమిత్తం పరకాల ఆసుపత్రికి తరలించారు. పోలీసులు వివరాలు సేకరించారు. కాజీపేట గ్రామానికి చెందిన దాడబోయిన ప్రశాంత్ వరంగల్ ఎంజీఎంలో తెలంగాణ ప్రభుత్వ పార్థివ వాహన డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. టేకుమట్ల లో పార్థివ దేహాన్ని డ్రాప్ చేసి తిరిగి వెళుతున్న క్రమంలో నిద్ర మబ్బులో వాహనం నడుపుతూ అతన్ని ఢీ కొట్టినట్లు తెలిపారు. పరకాల పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



లేగ దూడలు పంపిణీ

నవతెలంగాణ-వేలేరు

మండలంలోని కమ్మరిపేట గ్రామంలో ఆదివారం శ్రీ పోతన గోశాల ఆధ్వర్యంలో సంత్ రవిదాస్ జయంతి సందర్భంగా 10 మంది రైతులకు 20 లేగ దూడలు పంపిణీ చేసారు. తెలంగాణ గోశాల ఫెడరేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మహేష్ అగర్వాల్ చేతుల మీదుగా పంపిణీ జరిగింది. కొమురం భీమ్ జిల్లా గోరక్ష సమితి అధ్యక్షురాలు, ఆఫీసు సూపరింటెండెంట్ దుర్గం రోజా మాట్లాడుతూ.. రాష్ట్రంలో మహేష్ అగర్వాల్ అనేక చోట్ల పశువులను కాపాడుటకు శ్రద్ధ చూపడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. లంపి వైరస్ సోకిన పశువులకు ఫెడరేషన్ ద్వారా ఉచితంగా హెూమియోపతి మందులు ఇస్తున్నామన్నారు. ప్రజలు అందరూ 1962 అంబులెన్స్ సేవలను ఉపయోగించుకోవాలని కోరారు. గోశాల అధ్యక్షులు దేవేందర్ నాయక్, వైస్ ఎంపీపీ అంగోతు సంపత్ , వార్డ్ మెంబర్ సంపత్, రవి, రమేష్, సోమల పాల్గొన్నారు.



స్నేహం కొలువ లేనిది

నవతెలంగాణ-ధర్మసాగర్

స్నేహమనేది కొలతలో కొలువ లేనిదని,అది ఎన్నటికీ విడదీయరానిది, మరిచిపోలేనిది అని పూర్వ గురువు, రిటైర్డ్ టీచర్స్ అధ్యక్షులు ఇ నర్సింహారెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని సుస్మిత గార్డెన్‌లో ఆదివారం1994-95 బ్యాచ్ పదవ తరగతి విద్యార్థులు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు. ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు. ఇలాంటి కార్యక్రమాలు చేయడం ద్వారా మానసిక ఉల్లాసంతో పాటు, ఆరోగ్యం కూడా మెరుగు పడుతుందన్నారు. అనంతరం గురువులను సన్మానించారు.య గురువులు సత్యపాల్ రెడ్డి, ప్రభాకర్,సమ్మయ్య,సుకూర్, రంజిత్ సింగ్, కృష్ణవేణి,కళావతి, వజ్ర,వాణి, సత్యసరస్వతి, కమిటీ సభ్యులు గుర్రపు రాజు,పుట్ట నవీన్,కొట్టే జలంధర్, బొడ్డు కమలాకర్, సుంకనపల్లి రాజ్ కుమార్, రమేష్, సదయ్య, వీరస్వామి,గుడి వెనుక దేవేందర్, గంకిడి శ్రీనివాస్ రెడ్డి చిలుక రవీందర్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



భూమి పూజలో.. ఇనగాల

నవతెలంగాణ దామెర

దామెర మండలం పసరుగొండ గ్రామంలో కాకతీయుల కాలంనాటి పురాతన శివాలయ పునర్నిర్మాణ మహోత్సవ భూమి పూజలో ఆదివార జరిగింది. కాంగ్రెస్ పార్టీ పరకాల నియోజకవర్గ ఇన్‌చార్జి ఇనుగాల వెంకట్రాంరెడ్డి పాల్గొని మాట్లాడారు. శివాలయానికి ఇనగల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా తగిన ఆర్థిక సాయం చేస్తానని తెలిపారు. మండల అధ్యక్షుడు మన్నెం ప్రకాష్‌రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పోలెపాక శ్రీనివాస్ ఎంపీటీసీ శనిగరం కళా సుధాకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బీరం రజనీకర్ రెడ్డి, అమ్మ రమేష్, నల్ల సుధాకర్, బిక్షపతి గ్రామస్తులు పాల్గొన్నారు.



ఏసిడి విద్యుత్ చార్జీలు తగ్గించాలి : కాంగ్రెస్

నవతెలంగాణ - పరకాల

రాష్ట్ర ప్రభుత్వం పెంచిన ఎసిడి కరెంటు చార్జీలను వెంటనే తగ్గించాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కటకూరు దేవేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని ఎన్పీడీసీఎల్ పరకాల ఏఈకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఆదేశం సారం రాష్ట్రవ్యాప్తంగా ఎన్పీడీ ఎల్ కార్యాలయం ముందు ధర్నా చేయాలని ఆదేశించడంతో కార్యక్రమాన్ని చేపట్టమని అన్నారు. ప్రభుత్వం రైతులకు సాగునీరు అందించాలని, నాణ్యమైన త్రీఫేస్ కరెంటు ఇవ్వాలని, 24 గంటల కరెంటు అమలు చేయాలని అన్నారు. రైతులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఏ ఒక్కటి నెరవేర్చలేదని ఆవేదన వ్యక్తం చేశారు .ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వ వైఖరి మార్చుకొని ఏసీబీ చార్జీలను వెంటనే తగ్గించేలా చూడాలన్నారు. మధ్యతరగతి వర్గాల ప్రజలు, దళితులకు ఉచిత కరెంటు అందజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు స్థానిక కౌన్సిలర్ పంచగిరి జయమ్మ హరి ప్రసాద్ ,జిల్లా నాయకులు కొయ్యాడ శ్రీనివాస్, రామచందర్, పరమేశ్వర్ ,సుమన్ ,షఫీ చంద్రమౌళి, రవీందర్ రెడ్డి ,నడిగూడ మండల అధ్యక్షులు బుర్ర దేవేందర్ గౌడ్ ,తదితరులు పాల్గొన్నారు.



గౌడ్ లు రాజకీయంగా ఎదగాలి

గోపా రాష్ట్ర అధ్యక్షుడు రమేష్ బాబు గౌడ్

నవతెలంగాణ-హనుమకొండ

గౌడలు ఆర్థికంగా ఎదిగి రాజకీయ రంగంలో రాణించాలని గౌడ్ ఆఫీసియల్, ప్రొఫెషనల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు మద్దెల రమేష్ బాబు గౌడ్ అన్నారు. ఆదివారం హనుమకొండ హంటర్ రోడ్ లోని కాకతీయ గౌడ హాస్టల్ భవానంలో హనుమకొండ జిల్లా గోపా అధ్యక్షుడు చిర్ర రాజు గౌడ్ అధ్యక్షతన గౌడ్ల రాజకీయ చైతన్య సదస్సు, మండల కమిటీల ప్రమాణ స్వీకార మహోత్సవంతోపాటు క్యాలెండర్ ఆవిష్కరించారు. ముఖ్య అతిథిలుగా రమేష్ బాబు గౌడ్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బైరి రవి కృష్ణ గౌడ్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా రమేష్ బాబు గౌడ్ మాట్లాడుతూ గౌడ్ లను అన్ని రంగాల్లో రాణించేందుకు గోపా కృషి చేస్తుందన్నారు. త్వరలో వరంగల్‌లో రాజకీయ ప్లీనరిని ఏర్పటు చేయబోతున్నట్లు ప్రకాకటించారు. రాష్ట్రంలో 20 నియోజకవర్గాల్లో గౌడ ఓటర్లు అత్యధికంగా ఉన్నారని గుర్తు చేశారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బైరి రవి కృష్ణగౌడ్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో పార్టీలు అతీతంగా గౌడ్‌లు గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. గోపాకు ఎల్లప్పుడు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయన్న గౌడ్, పెద్ది వెంకట్ నారాయణ గౌడ్, జనార్ధన్ గౌడ్, డాక్టర్ లక్ష్మి నారాయణ గౌడ్,వడ్లకొండ వేణు గోపాల్ గౌడ్,లయన్స్ గవర్నర్ కన్నా పర్శరాములు గౌడ్, తాళ్లపెల్లి సురేష్ గౌడ్, చిర్ర ఉపేందర్ గౌడ్, రాజేష్ గౌడ్,సునీల్ గౌడ్, కిరణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కాలనీ అభివృద్ధికి కృషి

నవతెలంగాణ-కాజీపేట


వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే రమేష్ సహకారంతో టీఎన్జీవోస్ కాలనీ అభివృద్ధికి కృషి చేస్తానని గ్రేటర్ వరంగల్ 64వ డివిజన్ అధ్యక్షుడు దువ్వ శ్రీకాంత్ అన్నారు. మడికొండ టీఎన్జీవోస్ పరిధి లోని కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు పెట్టం సాంబయ్య ఆధ్వర్యంలో సభ్యులు డివిజన్ అధ్యక్షులు దువ్వ శ్రీకాంత్ నీ కలిసి సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు. అనంతరం దువ్వ శ్రీకాంత్ మాట్లాడుతూ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ సహాయ సహకారాలతో రహదారులు, కాలనీలలో డ్రైనేజీలు నిర్మించనున్నామన్నారు. కాలనీలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 64 డివిజన్ మడికొండ పట్టణ శాఖ అధ్యక్షులు వెన్నమల్ల రమేష్,నాయకులు, టిఎన్జీవోస్ కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు. .

రేషన్ డీలర్ల మండల కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ -కొడకండ్ల

రేషన్ డీలర్ల మండల కార్యవర్గం ఆదివారం మండల కేంద్రంలో ఎన్నుకోవడం జరిగింది. మండల అధ్యక్షునిగా ఎలపాటి ఇంద్రారెడ్డి ఉపాధ్యక్షులుగా దూదిమెట్ల సోనా బాబు యాదవ్ ప్రధాన కార్యదర్శిగా భూక్య రవీందర్, కోశాధికారిగా ఎడెల్లి యాకయ్య, కన్వీనర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మాట్లాడుతూ రేషన్ డీలర్ల సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన డీలర్లు పాల్గొన్నారు.



అంబులెన్స్ లో బెల్లం, మద్యం బాటిళ్లు తరలింపు

ఇద్దరిపై కేసు నమోదు

నవతెలంగాణ-పెద్దవంగర /తొర్రూరు

అంబులెన్స్ లో బెల్లం, మద్యం బాటిళ్లు తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను ఆదివారం తొర్రూర్ ఎక్సైజ్ అధికారులు అరెస్టు చేశారు. ఎక్సైజ్ సీఐ వరద శ్రీనివాసులు తెలిపిన వివరాల ప్రకారం.. వడ్డెకొత్తపల్లి సబ్ స్టేషన్ సమీపంలో తనిఖీలు చేపట్టారు. అంబులెన్స్ లో 70 కిలోల బెల్లం, 14 మద్యం బాటిళ్లు తరలిస్తున్న ఎండీ ముస్తఫా, ఎట్ల సందీప్ పట్టుబడ్డారు. వాటిని స్వాధీనం చేసుకుని, ఇరువురిపై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. కార్యక్రమంలో ఎక్సైజ్ పోలీసులు మధు, శ్రీనివాస కుమార్ పాల్గొన్నారు.



ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలి

అసెంబ్లీలో గళమెత్తిన మంథని ఎమ్మెల్యే శ్రీధర్ బాబు

నవతెలంగాణ-మల్హర్‌రావు

ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని జాతీయ కాంగ్రెస్ కార్యదర్శి, మాజీమంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు అసెంబ్లీలో తన గళాన్ని వినిపించారు. శనివారం జరిగిన శాసన సభ సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆరోపించారు. కరెంటు కోతలు అధికంగా ఉన్నాయని, నిరుద్యోగ భృతి ఏమైందని, ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని ప్రభుత్వం నీరుగార్చిందని ప్రశ్నించారు. వైద్య విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందన్నారు.కాళేశ్వరం వల్ల కొత్తగా ఎన్ని ఎకరాలకు సాగునీరు అందుతుందో చెప్పాలన్నారు.మంథని నియోజకవర్గంలో పోతారం, దామరకుంట, వల్లెంకుంట వద్ద లిఫ్ట్ లను ఏర్పాటు చేసి, చిన్న కాళేశ్వరంను వెంటనే పూర్తి చేయాలన్నారు. ఉద్యోగులకు జీతాలు టైం కు రావడం లేవు, డీఏ లు లేవు, పిఆర్సి లేదని, సీపీఎస్ రద్దు లేదు, ఉద్యోగులకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు.రాష్ట్రవ్యాప్తంగా 7000 ధాన్యం కొనుగోలు ఏర్పాటు చేశారన, కానీ ఆ కొనుగోలు కేంద్రంలో రైతులను మోసం చేస్తూ అక్రమాలకు పాల్పడుతున్నారన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులను మోసం చేస్తున్నారన్నారు. క్వింటాలుకు 8 కేజీల చొప్పున పక్కన పెడుతు దోచుకుంటున్నారని తెలిపారు. భూపాలపల్లి పెద్దపెల్లి జిల్లాలకు సంబంధించిన చైర్మన్ తో పలుమార్లు మాట్లాడడం జరిగిందన, కరెంట్ కోతలతో రైతులకు గురివుతున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 26లక్షల మంది నిరుద్యోగులకు ఎప్పుడు నిరుద్యోగభృతి ఇస్తారో తెలపాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో చేపట్టిన ఫీజు రీయింబర్స్మెంట్ ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని పక్కన పెట్టడంతో అనేకమంది పేద విద్యార్థులు బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీలకు సంబంధించిన ఫీజు రియంబర్స్మెంట్ విషయంలో ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. ప్రతి జిల్లాకు ఒక సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఏమైందని అన్నారు. 108 అంబులెన్స్ సేవలను ప్రభుత్వం పూర్తిగా గాలికి వదిలేసిందన్నారు. ఇరిగేషన్ ప్రాజెక్టు విషయంలో కాళేశ్వరం అతిపెద్ద ప్రాజెక్టు అని, కానీ ఎవరికి ఉపయోగపడుతుందోసమాధానం చెప్పాలన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు కట్టిన ప్రాంతంలో స్థానిక రైతులకు మేలు జరిగిందా లేదా ఒకసారి సర్వే చేపించాలని కోరారు. నాలుగు సంవత్సరాల నుండి పదే పదే పోతారం, దామరకుంట వద్ద లిఫ్టలను ఏర్పాటు చేయాలన్నారు. వల్లెంకుంట పలిమెల,కుదురుపల్లి నాగరం, కుట్లం, లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులకు సంబంధించి బడ్జెట్ సాంక్షన్ చేసి ఇవ్వాలన్నారు. సర్పంచ్‌ల నిధుల్లో స్పష్టత లేదని, సర్పంచుల అంశం విషయంలో నిధులు లేకుండా, తమ నియోజకవర్గంలో ఉప సర్పంచ్ ఆత్మహత్య చేసుకున్న ఘటన కూడా ఉందన్నారు.

'ప్రజా చైతన్య యాత్ర' ప్రారంభం

నవతెలంగాణ - కాటారం

కాటారం మండలంలోని గుండ్రాత్ పల్లి గ్రామపంచాయతీ లో ఆదివారం ఉట్లపల్లి పోచమ్మ ఆలయంలో బీజేపీ రాష్ట్ర నాయకులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి చేపట్టిన మంథని ప్రజా చైతన్య యాత్ర , మంథని ప్రజా గోస బీజేపీ భరోసా, గడప గడపకి సునీల్ అన్న యాత్ర ని మాజీ ఎంపీ బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు గడ్డం వివేక్ వెంకట స్వామి ఉట్ల పల్లి పోచమ్మ తల్లి దగ్గర ప్రత్యేక పూజలు చేసి అనంతరం యాత్ర ను ప్రారంభించారు . ఈ సందర్భంగా వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ కాళేశ్వరం,అన్నారం ప్రాజెక్టుల వల్ల అన్నారం గ్రామస్తులు ప్రతి సంవత్సరం పంటలు పూర్తిగా నష్టపోతున్నారు , కెసిఆర్ ప్రభుత్వం ఈ కాళేశ్వరం ప్రాజెక్టుపై వేలకోట్ల అవినీతి చేసిందని అన్నారు. మెగా కష్టారెడ్డి వంటి వాళ్లకు ప్రాజెక్టులను అప్పగించి ప్రపంచంలోనే ధనికుడ్ని చేసిందని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు కమిషన్ల ప్రాజెక్టు. ప్రతి సంవత్సరం ప్రాజెక్టు బ్యాక్ వాటర్ వల్ల పంటలు నష్టపోతున్న రైతులకు ఏ విధమైన సహాయ సహకారాలు అందించకపోవడం, బాధాకరం అని అన్నారు. ప్రజలలో చైతన్యం నింపడానికి ఇటువంటి యాత్రలు అవసరమన్నారు, మంథని నియోజక వర్గ ప్రాంతాన్ని అనేక విధాలుగా ఇబ్బందులు గురి చేస్తూ ఈ కాళేశ్వరం నిర్మాణం వల్ల ఈ ప్రాంతం పూర్తిగా ముంపుకు గురై పంటలు వేసుకోలేని స్థితిలో ఉన్నారని అన్నారు. రైతాంగం చాలా ఇబ్బందుల గురవుతున్నారని అలాగే ఈ ప్రాంతానికి ప్రత్యేక నిధులు కేటాయించకుండా ఈ ప్రాంతాన్ని నిర్వీర్యం చేశారని తెలిపారు. రాష్ట్ర నాయకులు చంద్రుపట్ల సునీల్ మాట్లాడుతూ ప్రజా చైతన్య యాత్ర అన్నారం గ్రామంలో చేయడానికి ముఖ్య కారణం కాళేశ్వరం ప్రాజెక్టు, అన్నారం ప్రాజెక్టు, వల్ల ఎక్కువగా నష్టపోయేది ఈ ప్రాంత గ్రామస్తులే, ఇక్కడ నుండే ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి, ఈ యాత్రను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. గ్రామ పంచాయతీలకు కేంద్ర ప్రభుత్వం నిధులు ఇస్తే మళ్లించిన ప్రభుత్వం కేసీఆర్‌దని అన్నారు. బీజేపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అన్నారం ప్రాంతంలో ఒక ప్రాథమిక వైద్యశాల ,కరెంటు సబ్స్టేషన్ , కాళేశ్వరం నుండి అన్నారం వరకు బస్సు సౌకర్యం, కాలేశ్వరం నుండి అన్నారంకు మధ్యలో వంతెన నిర్మిస్తామని అన్నారు.

మహాదేవ్ పూర్ : మండలం లోని ఉట్లపల్లి పోచమ్మ ఆలయంలో బీజేపీ రాష్ట్ర నాయకులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి చేపట్టిన మంథని ప్రజా చైతన్య యాత్ర మంథని ప్రజా గోస బీజేపీ భరోసా, గడప గడపకి సునీల్ అన్న యాత్రను మాజీ ఎంపీ బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు గడ్డం వివేక్ వెంకట స్వామి ఉట్ల పల్లి పోచమ్మ తల్లి దగ్గరఆదివారం ప్రారంభించారు. అన్నారం లో జెండా ఆవిష్కరణ చేశారు. మాజీ ఎంపీ వివేక్ వెంకటస్వామి మాట్లాడారు. మంథని మాజీ ఎమ్మెల్యే చంద్రుపట్ల రాం రెడ్డి ,బీజేపీ జిల్లా అధ్యక్షుడు కన్నం యుగదిశ్వర్ , యాత్ర ప్రముఖ్ వెన్నంపల్లి పాపయ్య ,పెద్దపల్లి జిల్లా ఇంచార్జి రావుల రామ్ నాథ్ ,జిల్లా మంథని నియోజకవర్గ ప్రభారీ అనిల్ రెడ్డి , మండల అధ్యక్షులు బొమ్మన భాస్కర్ రెడ్డి, మహాదేవ్ పూర్ మండల అధ్యక్షులు సిరిపురం శ్రీమన్నారాయణ,యాత్ర సహ ప్రముఖ్ లు దుర్గం తిరుపతి, వివిధ మండలల అధ్యక్షులు మల్యామోహన్ రావు, సంపత్, బొమ్మన భాస్కర్ రెడ్డి, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పాగే రంజిత్ కుమార్, చింతకాని ఎంపీటీసీ ఉడుముల విజయరెడ్డి,మండల అధ్యక్షులు జంగంపల్లి అజయ్,మండల ప్రధాన కార్యదర్శులు బొల్లం కిషన్, సూరం మహేష్, మంథని రాజేందర్ పాల్గొన్నారు



గొత్తికోయ గూడెంలో కార్డన్ సెర్చ్

నవతెలంగాణ-మహాదేవపూర్

పలిమెల మండల కేంద్రానికి చెందిన గుత్తికోయ గూడెంలో కమ్యూనిటీ కాంటాక్ట్ లో భాగంగా ఎస్సై అరుణ్ ఆధ్వర్యంలో ఆదివారం కార్డన్ సెర్చ్ నిర్వహించారు. గూడెంలో తనిఖీలు నిర్వహించిన అనంతరం గ్రామస్తులతో మాట్లాడారు. మావోయిస్టులకు ఆశ్రయం ఇవ్వకూడదని అన్నారు. మావోయిస్టులు ప్రభుత్వ విధానాలకు, ప్రజా జీవనానికి వ్యతిరేకంగా పని చేస్తున్నారని తెలిపారు. మావోయిస్టులకు ఆశ్రయం ఇచ్చినా, సహాయం చేసినా చట్ట పరంగా చర్యలు ఉంటాయని తెలిపారు.

ప్రభుత్వ బడుల అభివృద్ధిలో భాగస్వాములు కావాలి

రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ

మంత్రి దయాకర్ రావు

నవతెలంగాణ -తొర్రూర్ రూరల్



ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో పూర్వ విద్యార్థులు భాగస్వాములు కావాలని రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. మండలంలోని వెలికట్ట గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో ఏళ్ళ క్రితం చదివిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొన్నారు. అంతకుముందు పూర్వ విద్యార్థులు ఏర్పాటుచేసిన సావిత్రిబాయి పూలే జ్యోతిబాపూలే విగ్రహాలను ఆవిష్కరించారు. అకాలంగా మృతి చెందిన స్నేహితులకు సంతాపం తెలిపారు. అనంతరం విశ్రాంత ఉపాధ్యాయులను సత్కరించారు. ఉపాధ్యాయుడు సోమారపు ఐలయ్య అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ...పూర్వ విద్యార్థులు ఏళ్ల అనంతరం ఒక్కచోట చేరి జ్ఞాపకాలను గుర్తు చేసుకోవడం అభినందనీయమన్నారు. పూర్వ విద్యార్థుల చొరవతో రాష్ట్రంలోని అనేక పాఠశాలలు ప్రగతి పథంలో ఉన్నాయని గుర్తు చేశారు. ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్యతో పాటు అధునాతన వసతులు కల్పించి దశల వారీగా డిజిటల్ విద్యా విధానాన్ని ప్రవేశపెట్టనున్నామని తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో తీవ్ర నిరాదరణకు గురైన ప్రభుత్వ పాఠశాలలను మన ఊరు-మన బడి కార్యక్రమంతో కార్పొరేట్ స్థాయిలో పాఠశాలలను ముస్తాబు చేస్తున్నామని అన్నారు. పాఠశాలల అభివృద్ధికి రూ.7,289 కోట్ల నిధుల్ని కేటాయించామని తెలిపారు. శిథిలమైన గదుల స్థానంలో కొత్త క్లాస్ రూంల ఏర్పాటు, డిజిటల్ విద్య వంటి వాటిని అమలు చేసి ప్రభుత్వ విద్యా విధానం



రూపురేఖలే మారనున్నాయని వివరించారు. తెలంగాణ ఏర్పాటు తర్వాత రాష్ట్రంలో 1000 గురుకులాలను ఏర్పాటు చేయడంతోపాటు ఇంటర్ కాలేజీలను 1050 పెంచినట్లు చెప్పారు. ఎస్సీ, ఎస్టీ బాలికల కోసం ప్రత్యేకంగా 53 డిగ్రీ గురుకుల కళాశాలలను త్వరలోనే ప్రారంభిస్తామని మంత్రి తెలిపారు. రూ. కోటి వరకు పాఠశాలలకు విరాళమిస్తే పాఠశాలలకు వారి పేర్లను పెట్టడం జరుగుతుందన్నారు.వెలికట్టలో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. ఆర్డీవో రమేష్, జెడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్, సర్పంచ్ పోసాని పుష్పలీల సంతోష్,ఎంపీటీసీ బత్తుల మల్లమ్మ, ఉప సర్పంచ్ దీకొండ యాకన్న,రిటైర్డ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ చందా మల్లయ్య, హెచ్ఎంలు శ్రీను బాబు, ఉమాదేవి, డీఎస్పీ గుజ్జ రమేష్, స్థానికులు పోసాని రాములు బత్తుల యాకయ్య, రాజేశ్వరి, దొడ్డ విజయ్, బాబు,వెంకన్న గౌడ్,మాలోతు రెడ్యా నాయక్, పాకనాటి మోహన్ రెడ్డి, దీకొండ సమ్మయ్య, యాక లక్ష్మీ శంకరయ్య, లక్ష్మయ్య పాల్గొన్నారు.

దేవాలయాల అభివృద్ధికి నిరంతర కృషి

పాలకుర్తి నియోజకవర్గం లోని దేవాలయాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. ఆదివారం మండలంలోని నాంచారి మడూరు గ్రామానికి చెందిన కోడూరు నరసింహ రెడ్డి సహకారంతో సుమారు 2 కోట్ల 50 లక్షల నిధులతో చేపడుతున్న పురాతన కాలం నాటి శివాలయం వేణుగోపాల స్వామి ఆలయ పునర్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈనెల 22,23,24 తేదీలలో జరుపుకునే ఉత్సవాల్లో స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు తొర్రూరు ఆర్డీవో రమేష్, జెడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్, పాలకుర్తి దేవస్థాన కమిటీ చైర్మన్ రామచంద్రయ్య శర్మ పిఏ సిఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్, స్థానిక సర్పంచ్ గుంటుక యాదలక్ష్మి యాకయ్య ఎంపిటిసి కుంభం సుకన్య రెడ్డి, ఉప సర్పంచ్ నల్లమాస వెంకటేశ్వర్లు,ప్రధాన అర్చకులు డివిఆర్ శర్మ గౌతమ్ శర్మ పాల్గొన్నారు.



దొరవారి తిమ్మాపూర్ గ్రామాన్ని తరలించొద్దు

నవతెలంగాణ-కొత్తగూడ

గూడూరు మండలంలోని దొరవారి తిమ్మాపూర్ గ్రామాన్ని ఎక్కడికి తరలించొద్దని ఆదార్ సొసైటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రిటైర్డ్ డిఈ మెట్ల పాపయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం దొరవారి తిమ్మాపురం గ్రామాన్ని సందర్శించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామానికి రోడ్డు కావాలని అడిగితే ఊరు మొత్తం ఖాళీ చేయాలని అధికారులు చెప్పడం సిగ్గుచేటని అన్నారు. వంద సంవత్సరాల చరిత్ర కలిగిన దొరవారి తిమ్మాపురం గ్రామ అమాయక ఆదివాసి అడవి బిడ్డల్ని రాష్ట్ర ప్రభుత్వం, అటవీశాఖ అధికారులు భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రజల పక్షాన నిలబడి వెంటనే ఇలాంటి కుటిల ప్రయత్నాలను మానుకోవాలని హెచ్చరించారు. లేనిపక్షంలో అన్ని ఆదివాసి గుడాలలో మాలిదశ తిరుగుబాటు తప్పదన్నారు. ఆయన వెంటఏఈడబ్ల్యూసిప రాష్ట్ర నాయకులు బుగ్గ రామనాథం, ఎంపీటీసీ గుండెబోయిన నాగమణి, ఏఈడబ్లుసిప నాయకులు వట్టం సాయిలు, సువర్ణపాక సమ్మయ్య, పూనెం రాంచందర్, పెనుక లక్ష్మయ్య, రమేష్, అర్రెమ్ వీరస్వామి, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

బీరప్పకు గుడికి భూమి పూజ

నవతెలంగాణ - నర్మెట్ట

నర్మెట్ట మండలంలోని మచ్చు పహాడ్ గ్రామంలో బీరప్ప నూతన గుడి ఏర్పాటుకు ఆదివారం కురుమ సంఘం నాయకులు ఆధ్వర్యంలో భూమి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రమిని శివ రాజు, ఎంపీపీ గోవర్ధన్ ఉప సర్పంచ్ కొంపెల్లి రాజు, బీఆర్ఎస్ తరిగొప్పుల నర్మెట్ట మండలాల కన్వీనర్ పెద్ది రాజిరెడ్డి, మాజీ సర్పచులు కుమారస్వామి జయరామ్, యదయ్య వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



పోచమ్మ గుడి నూతన గుడి నిర్మాణం భూమి పూజలు

నవతెలంగాణ - నర్మెట్ట

మచ్చు పహాడ్ గ్రామంలో నూతనంగా నిర్మించబోయే పోచమ్మ తల్లి గుడి నిర్మాణం కోసం సర్పంచ్ రామిని శివరాజు ఆధ్వర్యంలో పోచమ్మ నిర్మాణానికి భూమి పూజలూ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోవర్ధన్ ఉప సర్పంచ్ రాజు ఉమ్మడి మండలాల బీ ఆర్ఎస్ పార్టీ కన్వీనర్ పెద్దిరాజు రెడ్డి వార్డు సభ్యులు మామిడాల వెంకటయ్య మాజీ సర్పంచ్ గొల్లపల్లి కుమారస్వామి పరిదిల యాదయ్య కుల సంఘాల పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



మృతుడి కుటుంబానికి సహాయం

నవతెలంగాణ-తరిగొప్పుల

మండల పరిధి అంకుషాపురం గ్రామానికి చెందిన వీఆర్ఏ దిండిగాల వెంకటయ్య శనివారం రాత్రి మరణించగా తహసిల్దార్ హరిప్రసాద్ ఆదేశాల మేరకు ఆర్ఐ రవీందర్ ఆదివారం మృత దేహానికి నివాళి అర్పించారు. పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని మృతుడి కుటుంబానికి అందజేశారు. వారి వెంట వివిధ గ్రామాల వీఆర్ఏలు పాల్గొన్నారు.



పాలకుల ప్రజా వ్యతిరేక విధానాల పై పోరాడాలి : సీపీఐ(ఎం)

నవతెలంగాణ-బయ్యారం

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై శ్రామిక వర్గం రైతాంగం ఐక్యంగా పోరాడాలని సిపిఎం మహబూబాద్ జిల్లా కార్యవర్గ సభ్యులు మండ రాజన్న పిలుపునిచ్చారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో నంబూరి మధు అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాజన్న మాట్లాడుతూ... కేంద్ర బడ్జెట్ దేశంలోని పేద ప్రజల పై, రైతాంగం, శ్రామిక వర్గం, చిన్న ఉత్పత్తిదారుల పై దాడి చేసిందని, ఉపాధి హామీకి భారీ కోత విధించిందని, ఆహార సబ్సిడీ ఎరువుల సబ్సిడీ భీమా నీటిపారుదల వ్యవసాయం కార్మికులు అన్ని ఇతర సామాజిక వర్గాలకు కేటాయింపుల్లో భారీ కోతలు పెట్టడం అన్యాయమని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో విభజన చట్టంలో ఇచ్చిన హామీ బయ్యారంకు ఫ్యాక్టరీ ఊసే లేదన్నారు. పతికి గిట్టుబాటు ధర కల్పించాలని సీజన్ ప్రారంభంలో 9800 ఉండగా దళారుల మోసం వల్ల 7000 లోపే అమ్మకాలు జరుగుతున్నాయని అన్నారు. పోడు భూముల సమస్యలు, ఇండ్లు ఇళ్ల స్థలాలు ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 9 న హైదరాబాదులో ఇంద్ర పార్క్ వద్ద మహాధర్నా ఉంటుందని ప్రజలు కదిలి రావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మండల నాయకులు తోడుసు యాదగిరి, యాకుబ్, వల్లాల వెంకన్న, చంటి, శ్రీను, ఆనందరావు పాల్గొన్నారు.

రవి పై పెట్టిన పీడీ యాక్ట్, అక్రమ కేసులను ఎత్తివేయాలి

అఖిల భారత రైతు కూలీ సంఘం డిమాండ్

నవతెలంగాణ-బయ్యారం

సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ భద్రాచలం డివిజన్ కార్యదర్శి, అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, నిత్యం ప్రజా సమస్యల పైన పోరాడుతున్న మోర రవి పై పెట్టిన పీడీ యాక్ట్ ను, అక్రమ కేసులను పెట్టడాన్ని అఖిల భారత రైతు కూలి సంఘం రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు ఖండిస్తు కేసులను వెంటనే ఎత్తువేయాలని డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... భద్రాచలం డివిజన్ ఆదివాసులు సాగు చేసుకుంటున్న పోడు సాగు భూములకు పట్టాలి ఇవ్వాలని, గోదావరి ముంపు బాధితులకు నష్టపరిహారం ఇవ్వాలని, ప్రజల తరపున పోరాడుతుంటే, అక్రమ కేసులు పెట్టడం సరికాదన్నారు. రాష్ట్రంలో నియంత పరిపాలన కొనసాగుతుందని అనడానికి ఇది ఉదాహరణ అని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించకుండా, నిర్బంధం, అక్రమ కేసుల ద్వారా ఉద్యమాలని ఆపడం కెసిఆర్ ప్రభుత్వానికి చెల్లుతుందని ఎద్దేవా చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా నాయకుల పై పీడి యాక్ట్, అక్రమ కేసులు పెట్టడాన్ని ప్రజలు ప్రజాస్వామిక వాదులు తీవ్రంగా ఖండించాలని కోరారు.

అక్రమ కేసులను ఎత్తివేయాలి

గ్రామ ఉప సర్పంచ్ దోనికేన స్వాతి

నవతెలంగాణ- దంతాలపల్లి

మండలంలోని బీరిశెట్టిగూడెం గ్రామ సర్పంచ్ గుగులోత్ నెహ్రూ నాయక్ ఇటీవల క్రిమిసంహారక మందు సేవించి ఆత్మ హత్యాయత్నం చేసుకున్న విషయంలో మాకు ఎలాంటి సంబంధం లేదని, ఉద్దేశపూర్వకంగా కావాలనే కొందరి సూచనల మేరకు మాపై అక్రమ కేసులు పెట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని గ్రామ ఉపసర్పంచ్ డోనికేన స్వాతి ఆమె భర్త వెంకన్న,గ్రామ నాయకులు పాషా ఆరోపించారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సర్పంచ్ తన సొంత కుటుంబ సభ్యులతో, మానసిక ఒత్తిడితో క్రిమిసంహారక మందు సేవించి ఆత్మహత్యయత్నం చేసుకున్నాడనే విషయం గ్రామస్తులందరికీ తెలుసన్నారు. కావాలనే కొంతమంది నాయకులు చెక్కుల విషయాలను బూచిగా చూపుతూ తమపై అక్రమ కేసుల్ని నమోదు చేపించడానికి ప్రయత్నిస్తున్నారని అన్నారు. .ప్రభుత్వం తరపున మంజూరైన ప్రతి పని పూర్తి స్థాయిలో చేసిన పనికి సంబంధించిన చెక్కుకు ప్రతి దానికి సంతకాలు పెట్టానన్నారు. సమగ్ర దర్యాప్తు చేసి తమకు న్యాయం చేయాలని కోరారు. పాషా మాట్లాడుతూ తన సొంత అన్నకుటుంబ సభ్యుల మానసిక ఒత్తిడి కారణంగానే సర్పంచ్ ఆత్మహత్య యత్నం చేసుకున్నాడని, పూర్తి స్థాయిలో విచారణ జరిపి నిజానిజాలను తెల్చి చర్యలు తీసుకోవాలని కోరారు.



1500 కిలోల నల్ల బెల్లం పట్టివేత

20 లీటర్ల నాటుసారా, పటిక స్వాధీనం

ఎక్సైజ్ సీఐ శ్రీనివాసులు

నవతెలంగాణ తొర్రూరు

తొర్రూరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని దంతాలపల్లి ఎక్స్ రోడ్ వద్ద ఆదివారం తెల్లవారుజామున జరిపిన దాడులందు బొలెరో వాహనము, నల్ల బెల్లము సీజ్ చేసినట్లు తొర్రూరు ఎక్సైజ్ సీఐ శ్రీనివాసులు తెలిపారు. దంతాలపల్లి ఎక్స్ రోడ్ వద్ద రూట్ వాచ్ చేస్తుండగా అటుగా వచ్చిన బొలెరో వాహనంను అనుమానంతో ఆపారు. అందులో 1500 కిలోల నల్లబెల్లం ఉన్నట్టు గుర్తించారు. 50 కిలోల బ్యాగులు మొత్తం 30 బ్యాగులు ఉన్నాయి. ఐదు కిలోల పట్టిక, 20 లీటర్ల నాటు సారా పట్టుబడింది. జరిగినదని, సదరు వాహనము నందలి వ్యక్తులను విచారించగా తుంగతుర్తి మండలం దేవుని గట్టు తాండకు చెందిన ఇస్లావత్ విజయ్ అనబడు వ్యక్తి చిత్తూరు జిల్లా మదనపల్లి నివాసి ఎం జానకిరామ్‌తో కలిసి అక్రమంగా తొర్రూరు, నర్సింహులపేట మండలంలో వివిధ తండాలకు సరఫరా చేయడానికి తీసుకొని వచ్చినట్టు ఒప్పుకున్నారు. వారిని అదుపులోనికి తీసుకొని బొలెరో వాహనము, 1500 కిలోల నల్ల బెల్లం, ఐదు కిలోల పట్టిక, 20 లీటర్ల నాటు సారాయి స్వాధీన పరుచుకున్నట్లు సిఐ శ్రీనివాసులు తెలిపారు. ఎక్సైజ్ ఎస్ఐ బి మధు, హెడ్ కానిస్టేబుల్ మధు, కానిస్టేబుళ్లు శ్రీనివాస్, కుమార్, గౌస్, శ్రావణ్ లు పాల్గొన్నారు.



ఎన్ని యాత్రలు చేసినా జిల్లా ప్రజలు కాంగ్రెస్ పార్టీనీ నమ్మే స్థితిలో లేరు

జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్

నవతెలంగాణ- ములుగు

ఎన్ని యాత్రలు చేసినా... ఎన్ని దండాలు పెట్టినా జిల్లా ప్రజలు కాంగ్రెస్ పార్టీకి మిమ్ములను నమ్మే స్థితులలో లేరని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరికా గోవింద్ నాయక్ అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ జిల్లా లో సోమవారం తాడ్వాయి మండలంలోని మేడారం సమ్మక్క సారలమ్మ జాతర నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు, రేవంత్ రెడ్డి నిర్వహించ తలపెట్టిన జోడో యాత్ర ఎందుకోసం చేస్తున్నారో జిల్లా ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడినప్పటి నుండి రాష్ట్రంలో ఉన్న అన్ని జిల్లాలతో సమానంగా కలిపి అంతకన్నా ఎక్కువగా ప్రత్యేక దృష్టి పెట్టి జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామన్నారు. రాష్ట్రంలోనే ములుగు జిల్లాను అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తున్నామన్నారు. స్వరాష్ట్రంలో గిరిజన ప్రాంతామైన జిల్లాకి గిరిజన యూనివర్సిటీ మంజూరు అయితే, గిరిజన యూనివర్సిటీ కోసం కాంగ్రెస్ ఎంపీ అయి ఉండి పార్లమెంటులో మాట్లాడారా అని ప్రశ్నించారు. నేడు రేవంత్ ములుగు జిల్లా నుండి పాదయాత్ర చేయడం విడ్డూరంగా ఉందని అన్నారు. గిరిజన యూనివర్సిటీ కోసం రాష్ట్ర ప్రభుత్వం అన్ని సదుపాయాలు కల్పించి తరగతులను ప్రారంభించండంటే అనేక రకాల కార్యక్రమాలు చేసిన పట్టించుకోని కాంగ్రెస్ ఇప్పుడు ఈ పాదయాత్ర ఎందుకని ఎద్దేవా చేశారు. ములుగు ప్రజలు అన్ని గమనించాలని అన్నారు. మేడారం సమ్మక్క సారలమ్మ జాతరను జాతీయ పండుగగా గుర్తించాలని పార్లమెంట్ లో ఏనాడైనా రేవంత్ ప్రశ్నించాడా అని అన్నారు. పాదయాత్రను భద్రాచలం నుండి ప్రారంభిస్తామని చెప్పి ఇప్పుడు ఇక్కడి నుండి ప్రారంభిస్తున్నారని, ఇందులో ఆంతర్యం ఏంటని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీలో ఉండే అంతర్గత కుమ్ములాటలు బయట పడతాయని గ్రహించి,ఇ ప్పుడు జిల్లా నుంచి ప్రారంభిస్తున్నారని అన్నారు. రాబోయే కాంగ్రెస్‌కు తగిన గుణ పాఠం చెబుతామని అన్నారు.

సుకన్య సమృద్ధి యోజనతో ఆర్థిక భరోసా

నవతెలంగాణ-మల్హర్‌రావు

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సుకన్య సమృద్ధి యోజన పథకంతో బాలికలకు ఆర్థిక భరోసా కలుగుతుందని మండల కేంద్రమైన తాడిచెర్ల తపాలా కార్యాలయం ఇంచార్జి పోస్ట్ మాస్టర్ రమేష్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పదేళ్లలోపు వయస్సు గల బాలికల పేరిట సుకన్య సమృద్ధి ఖాతా తెరవచ్చని, కుటుంబం నుంచి గరిష్టంగా ఇద్దరు బాలికల ఖాతాలు నిర్వహించుకోవచ్చన్నారు. ఈ పథకం కింద 7.6శాతం వడ్డీ లభిస్తుందన్నారు. ఆర్థిక సవత్సరంలో రూ.1000 కి తగ్గకుండా రూ.1.50 లక్షలకు మించకుండా డిపాజిట్ చేయవచ్చని పేర్కొన్నారు.21 సంవత్సరాలు వచ్చిన తరువాత మెచ్యూర్ వస్తుందన్నారు. ఈ పథకాన్ని బాలికల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

దుద్దిళ్లతోనే అన్ని విధాలా అభివృద్ధి

యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం క్రాంతి

నవతెలంగాణ-మల్హర్‌రావు

మంథని నియోజకవర్గం విద్యవైద్యంతోపాటు అన్ని విధాలా అభివద్ధి చెందాలన్న, ప్రజలకు శాంతియుతమైన పాలన అందాలన్న దుద్దిళ్ల కుటుంబంతోనే సాధ్యమని మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం క్రాంతి అన్నారు. ఆదివారం మండల కేంద్రములో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నిరుపేద విద్యార్థుల ఆకలి తెలిసిన బీఆర్ఎస్ నాయకులు కేవలం నాలుగేళ్ల మాత్రమే పెట్టి చేతులు దులుపుకోవడం సరికాదన్నారు. వారి ఆకలిని శాశ్వతంగా తీర్చే నాయకుడిని ప్రజలు కోరుతున్నట్లు గుర్తు చేశారు. అభివృద్ధి అంటే వాగులపై బ్రిడ్జీలు వేయడమే కాదని అన్నివిధాలా అభివృద్ధి చేయాలన్నారు.పల్లెల్లో ముఖ్యంగా అంతర్గత రోడ్లు, నాణ్యమైన విద్య వైద్యము, రైతులకు సాగు,తాగు నీటి సమస్యలు, యువతకు ఉపాధి,ప్రభుత్వాలు అందించే పథకాలను పార్టీలకు అతీతంగా అర్హులైన నిరుపేద కుటుంబాలకు అందించాలన్నారు. ఇది కేవలం ప్రజనాయకుడు శ్రీధర్‌బాబుతోనే సాధ్యపడుతుందన్నారు.

ములుగు నుంచి పాదయాత్ర ఏ ముఖం పెట్టుకొని చేస్తావ్?


నవతెలంగాణ-మరిపెడ

ములుగు నుంచి పాదయాత్ర ప్రారంభిస్తున్నానని చెప్తున్న పిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి ఆ జిల్లా అభివృద్ధి గురించి ఎన్నడు పట్టించుకోలేదని బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు భూక్యా ప్రవీణ్ నాయక్ ద్వాజమెత్తారు. ఏ ముఖం పెట్టుకొని ములుగు నుంచి పాదయాత్ర చేస్తావని రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. వెనుకబడిన ములుగు జిల్లాకు ప్రత్యేకంగా నిధులు కావాలని ఎన్నడైన కేంద్రాన్ని అడిగావా ? రాష్ట్రంలో కేంద్రంలో ఎన్నో ఏండ్లు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఆసియాలోనే అతిపెద్ద అయినా మేడారం గిరిజన జాతరకు జాతీయ పండుగగా హొదా ఎందుకు ఇవ్వలేదు? అని నిలదీశారా అన్నారు. రాష్ట్రంలో పైలట్ ప్రాజెక్ట్ ఇన్ ద డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ కార్యక్రమాన్ని ప్రారంభించిన రెండు జిల్లాల్లో ములుగుకు స్థానం కల్పించిన ఘనత సీఎం కేసీఆర్ కే దక్కిందని ప్రవీణ్ నాయక్ పేర్కొన్నారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక







బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ-రఘునాథపల్లి

మండలం యాపలగడ్డ తండాకు చెందిన వాంకుడోత్ శ్రీనివాస్ గత బుధవారం రఘునాదపల్లిలో యాక్సిడెంట్‌లో మృతి చెందాడు. ఆదివారం 2001-2002 బ్యాచ్ టెన్త్ మిత్రులు శ్రీనివాస్ కుటుంబానికి రూ.25000 అంద చేసారు . మృతునికి భార్య అనిత ఒక కుమారుడు ఒక కుమార్తె ఉన్నారు వారి కుటుంబానికి అన్ని విధాలుగా సహాయసహకారాలు అందిస్తాము అని అన్నారు. ఈ కార్యక్రమం లో పాగాలమఠం సాయిశివ ప్రసాద్, సట్ల తిరుపతి, ముప్పిడి రాజు, రంజిత్, రాజు, దనంజయ, నర్సింహా, నరేందర్ రెడ్డి, రంజిత్ రెడ్డి, గణేష్,రాజు కుమార్,తదితరులు పాల్గొన్నారు.



లక్ష రూపాయలు విరాళం

నవతెలంగాణ - నర్మెట్ట

నర్మెట్ట మండలంలోని ముచ్చు పహాడ్ గ్రామంలో నూతనంగా నిర్మించబోయే పోచమ్మ గుడి నిర్మాణానికి పెద్ది రాజిరెడ్డి లక్ష రూపాయలు విరాళంగా ఇచ్చారు. సర్పంచ్ రమిని శివ రాజు ఎంపీపీ గోవర్ధన్ ఉప సర్పంచి కొంపెల్లి రాజు మాజీ సర్పచులు కుమారస్వామి జయరామ్. యదయ్య వార్డు సభ్యులు వెంకట య్య యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు

తపాలాశాఖ సుకన్య ఖాతాల మేళా

నవతెలంగాణ - జనగామ కలెక్టరేట్

ఆడపిల్లల బంగారు భవిష్యత్తు కోసం భారత తపాలా శాఖ ఆధ్వర్యంలో ఈనెల 9, 10 తేదీల్లో విస్తృతస్థాయిలో సుకన్య సమృద్ధి ఖాతాల మేళాను ఏర్పాటు చేసినట్లు పోస్టల్ శాఖ జనగామ అసిస్టెంట్ సూపరింటెంట్ మూల రమాదేవి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అమృత్ పెక్స్ 2023 సందర్భంగా 9, 10 తేదీల్లో అన్ని పోస్ట్ ఆఫీస్ లలో ఆజాద్ కి అమృత్ మహోత్సవంలో భాగంగా సుకన్య సమృద్ధి యోజన ఖాతాలు ఓపెన్ చేయడానికి ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. సుకన్య ఖాతా తీయడానికి కేవలం 250 రూపాయలు మాత్రమే చెల్లించాలని, జనగామ వెస్ట్ సబ్ డివిజన్ పరిధిలో ఉన్న జనగామ హెడ్ పోస్ట్ ఆఫీస్, ఏడు సబ్ పోస్ట్ ఆఫీస్లు, 80 బ్రాంచ్ పోస్ట్ ఆఫీస్ లలో 10 సంవత్సరాల లోపు వయసుగల ఆడపిల్లల తల్లిదండ్రులు ఈ ఖాతాను ఓపెన్ చేయడానికి తగిన ఏర్పాట్లు చేసినట్లు ఆమె తెలిపారు. ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల ని సూచించారు.



మంత్రిని కలిసిన గౌడ నాయకులు

నవతెలంగాణ-దేవరుప్పుల

రాష్ట్ర పంచాయతీరాజ్,గ్రామీణ అభివృద్ధి,గ్రామీణ మంచినీటి సరఫరా శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును హైదరాబాద్ లోని మంత్రి నివాసంలో చిన్నమడూర్ గ్రామ గౌడ కులస్తులు అందరూ ఆదివారం మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా గ్రామంలో గౌడ సంఘము కోసం మినీ ఫంక్షనల్ ను కోరడం జరిగింది. మంత్రి వెంటనే మినీ ఫంక్షనల్ కోసం నిధులు మంజూరు చేశారు. మంత్రికి గౌడ సామాజిక వర్గం తరపున పుష్పగుచ్ఛం అందించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వంగ వెంకటేశ్వర్లు,గొడుగు మల్లిఖార్జున్,మండల నాయకులు విక్రమ్ రెడ్డి,మల్లికార్జున్,యువజన నాయకులు వంగ అర్జున్, తదితరులు పాల్గొన్నారు.



పేపర్ ప్లేట్ తయారీ యూనిట్ ప్రారంభం

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని నెల్లుట్ల గ్రామంలో చీటూరి నర్సయ్య నూతనంగా ఏర్పాటు చేసిన పేపర్ ప్లేట్ తయారీ కేంద్రాన్ని ని జనగామ జిల్లా ఎంపీపీ ల ఫోరం అధ్యక్షురాలు ఎంపీపీ చిట్ల జయశ్రీ ఉపేందర్ రెడ్డి ఆదివారం ప్రారంభించారు. పాస్టర్ ప్రవీణ్ కుమార్ , వార్డు మెంబెర్స్ దీకొండ రాజు, జగ్గం అశోక్, నల్ల బుచ్చమ్మ లక్ష్మయ్య గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



వ్యాపారంలో నష్టం... ఎన్నికల్లో ఓటమి

అప్పుల బాధతో వ్యాపారి ఆత్మహత్య

నవతెలంగాణ కాశిబుగ్గ

వ్యాపారంలో నమ్మిన వారి మోసం, వరుస నష్టాలు దీనికి తోడు గత గ్రేటర్ వరంగల్ మున్సిపల్ ఎన్నికల్లో కార్పొరేటర్ గా పోటీ చేసి ఓటమిపాలవ్వడం ఆవ్యక్తిని బాగా కృంగతీసింది. మున్సిపల్ ఎన్నికల్లో సుమారు రూ. 30 లక్షల వరకు చేసినప్పుకు ప్రతినెల వడ్డీ చెల్లిస్తున్నప్పటికీ మొత్తం డబ్బు లు ఒకేసారి చెల్లించాలని అప్పు ఇచ్చిన వారు వేధింపులకు గురి చేయడంతో చివరికి ఆవ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆదివారం 14వ డివిజన్ పరిధిలోని బాలాజీ నగర్ లో చోటుచేసుకుంది. ఏనుమాముల ఎస్సై శ్రీకాంత్, మృతుని కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం బాలాజీ నగర్ కు చెందిన గంధం కుమారస్వామి (జీకే) పసుపు వ్యాపారం చేసేవాడు. 2013 వరకు బాగానే సాగిన అతని వ్యాపారం నమ్మకస్తులే మోసం చేయడంతో క్రమంగా నష్టాల పాలయ్యారు. దీనికి తోడు 2021 లో జరిగిన గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో బిజెపి తరపున పోటీ చేసి ఓట మిపాలయ్యారు. ఎన్నికల ఖర్చులకోసం బాలాజీ నగర్ కు చెందిన మాజీ సర్పంచ్ సాంబేశ్వర్ వద్ద నుండి రూ.25 లక్షలు, కోట విజయ్ కుమార్ వద్దనుండి రూ.7లక్షలు అప్పుగా తీసుకున్నాడు. ఇట్టి డబ్బులకు ప్రతినెల మిత్తి చెల్లిస్తున్నప్పటికీ మొత్తం డబ్బులు కట్టమని సాంబేశ్వర్ అతని భార్య ప్రమీల వేధించడంతో గ్యారంటీ కోసం ఇటీవలే ఇంటి పత్రాలతో పాటు 12తులాల బంగారం ఇచ్చినట్లు తెలిపారు. అయినప్పటికీ సాంబేశ్వర్ దంపతులు వేధింపులు మానలేదు. దీనికి తోడు విజయ్ కుమార్ కూడా మొత్తం డబ్బులు చెల్లించాలని వేధించడంతో తన భర్త కుమారస్వామి ఆదివారం ఉదయం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు మృతుని భార్య లక్ష్మీ ఏనుమాముల పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. కాగా మృతునికి భార్య లక్ష్మి కుమారులు హితేష్, కిషోర్ కుమార్తె ప్రియాంక ఉన్నారు.

ప్రతీ కార్యకర్తను కాపాడుకునే బాధ్యత నాదే : ఎమ్మెల్యే

బీఆర్ఎస్ కేవీ నియోజక వర్గ కో ఆర్డినేటర్‌గా రమేష్

నవతెలంగాణ - స్టేషన్‌ఘనపూర్

ప్రతీ కార్యకర్తను కాపాడుకునే బాధ్యత నాదేనని, కంటికి రెప్పలా చూసుకుంటానని రాష్ట్ర తొలి ఉపముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే డా తాటికొండ రాజయ్య అన్నారు. భారత రాష్ట్ర సమితి కార్మిక విభాగం నియోజక వర్గ కో ఆర్డినేటర్ గా మండల కేంద్రానికి చెందిన తాటికొండ రమేష్ ను నియమించి, తన క్యాంపు కార్యాలయంలో ఆదివారం నియామక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీకోసం కష్టపడే వారికి, తప్పక మరువకుండా సముచిత స్థానం కల్పిస్తానని పేర్కొన్నారు. తనను గుర్తించి, పదవి అందించిందుకు కృతజ్ఞతలు తెలిపారు.



తద్వారా తనపై మరింత బాధ్యత పెరిగిందని, సహకరించిన నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు సింగపురం దయాకర్, యూత్ నియోజక వర్గ అధ్యక్షుడు మారేపల్లి ప్రసాద్, అధికార ప్రతినిధి ఆకారపు అశోక్, పట్టణ అధ్యక్షుడు మాతంగి కుమార్, తాటికొండ సురేష్ (గాయకుడు), డ్రైవర్లు, తదితరులు పాల్గొన్నారు.

నాణ్యతతో కూడిన పనులు చేపట్టాలి

స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే డా రాజయ్య

నవతెలంగాణ - స్టేషన్ ఘనపూర్

రాష్ట్ర ప్రభుత్వం నిధులతో చేపట్టే పనులు నాణ్యతతో చేస్తూ, త్వరితగతిన పూర్తి చేయాలని తొలి ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్యే డా తాటికొండ రాజయ్య అన్నారు. మండలంలోని ఇప్పగూడెం గ్రామ సర్పంచ్ జక్కుల పర్శరాములు, గ్రామ నాయకుల కలిసి ఆదివారం ఎమ్మెల్యేను మర్యాద పూర్వకంగా కలిశారు. కాగా, గ్రామంలో యాదవ సంఘ కమ్యూనిటీ హాల్ భవనానికి రూ. 5లక్షల ప్రొసీడింగ్ పత్రాలను అందజేశారు. గ్రామ అభివృద్ధికి మరింత నిధులు మంజూరీ చేయాలని కోరినట్లు సర్పంచ్ తెలిపారు. ఈకార్యక్రమంలో మండల బీసీ సెల్ అధ్యక్షుడు ఎన్నకూస రాంనర్సయ్య, గ్రామ అధ్యక్షుడు జూలుకుంట్ల రాజశేఖర్ రెడ్డి, కత్తుల డ్రైవర్



మల్లయ్య, కత్తుల ఘట్టుమల్లయ్య, జక్కుల రాజ్ కుమార్, బొట్ల పెద్దాపురం, కత్తుల రాజు, కుంట రాంబాబు, నల్ల బోయిన సాయిలు, కత్తుల రత్నాకర్, తదితరులు పాల్గొన్నారు.

నాణ్యతతో పనులు చేపట్టాలి : ఎమ్మెల్యే పెద్ది

నవతెలంగాణ-ఖానాపురం

నాణ్యతతో కూడిన సిసి రోడ్ల పనులు చేపట్టాలని స్థానిక ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి గుత్తేదారులకు, అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా వారు మండల కేంద్రంలోని బుధరావుపేట, ధర్మ రావు పేట లో జరుగుతున్న సిసి రోడ్ల నిర్మాణ పనులను ఆదివారం ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి దగ్గరుండి పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సహకారంతో నిధులు మంజూరు చేసుకున్నామని, విడుదలైన నిధులను ప్రజలకు అవసరమయ్యే రీతిలో గ్రామాల అవసరాలకు అనుగుణంగా ఉపయోగించుకోవాలని



అన్నారు. ఇటీవల కాలంలో 110 కిలోమీటర్ల సిసి రోడ్లకు నిధులు మంజూరు చేశామని, మంజూరు చేసిన నిధులతో సిసి రోడ్ల పనులు వేగవంత మయ్యాయని,త్వరితగతిన పనులను పూర్తి చేసి గ్రామ ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. నాణ్యతతో కూడిన రోడ్లను నిర్మించాలని సంబంధిత ఏజెన్సీ అధికారు లను ఆదేశించారు. ప్రతి గ్రామంలో, ప్రతి తండాలో, ఎక్కడా వదలకుండా 100శాతం సి-సి రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. గత 30 ఏళ్లుగా అభివృద్ధికి నోచుకోని తండాలు, గ్రామాలు తెలంగాణ ప్రభుత్వం వచ్చాక ముఖ్య మంత్రి కేసీఆర్ ప్రత్యేక చొరవతో అభివృద్ధి సాధిం చుకుంటున్నామని అన్నారు. ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, మాజీ మార్కెట్ చైర్మన్ బత్తిని శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ వెన్ను శృతి పూర్ణచందర్, పార్టీ ముఖ్య నాయకులు తదితరులు ఉన్నారు.

గ్రామాల అభివృద్ధే రాష్ట్రాభివృద్ధి : ఎమ్మెల్యే చల్లా

నవతెలంగాణ-సంగెం

తెలంగాణ రాష్ట్రంలోని గ్రామాల అభివృద్దే-రాష్ట్రాభివృద్ధిగా భావించిన ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలను అందిస్తున్నారని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని పల్లారుగూడ, మొండ్రాయి, ముమ్మడివరం గ్రామాలలో పర్యటించారు. పర్యట నలో భాగంగా రూ.7 కోట్ల 11 లక్షలతో సీసీ రోడ్లు, 20 లక్షలతో నిర్మించే మహిళ భవన నిర్మాణ పనులకు రాష్ట్ర రహదారుల సంస్థ చైర్మన్ మెట్టు శ్రీనివాస్‌తో కలిసి శంఖుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... గ్రామాల అభివృద్ధికి ఎన్ని నిధులైన వెచ్చించిచడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. రూ.200ఉన్న పెన్షన్ 2016 పెంచిన ఘనత సీఎం కెసిఆర్‌దే అన్నారు. గ్రామాలలో నెలకొల్పుతున్న మహిళ భవనాల వల్ల మహిళల ఆర్థికాభివృద్ధికి తోడ్పడుతుందన్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రి గా ఉంటేనే ఇప్పుడు వస్తున్న సంక్షేమ పథకాలకు మరింత రెట్టింపు అవుతా యన్నారు. వలసలకు వెళ్లిన కూలీల తిరిగి తెలంగాణ రాష్ట్రంలో ఆర్థికంగా స్థిరపడుతున్నరన్నారు. గ్రామాల్లో తప్పుడు ప్రచారం చేస్తున్న బిజెపి నాయకులను గ్రామ మహిళలు, యువలకు సరైన



రీతిలో బుద్ధి చెప్పాలన్నారు. వారు పరిపాలిస్తున్న రాష్ట్రాలలో ఏమేమి సంక్షేమ పథకాలకు అమలవుతున్నాయో ప్రశ్నించాలన్నారు. రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ మాట్లాడుతూ... నిత్యం నియోజకవర్గ అభివృద్ధికి,ప్రజల సంక్షేమానికి కృషిచేసి ఎమ్మెల్యే ఉండడం ఇక్కడి ప్రజల అదృష్టం.గత నాయకులు పరకాల నియోజకవర్గ అభివృద్ధిని విస్మరించారాన్నారు. కేంద్ర బిజెపిని గద్దె దించాలనే కేసీఆర్ జాతీయ రాజకీయాల్లో దూసుకెళ్తున్నార న్నారు. మత రాజకీయాలు ప్రోత్సహిస్తున్న బిజెపి పార్టీ నాయకులు ప్రజలు చేతుల్లో గుణపాఠం తప్పదని అన్నారు. జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, జెడ్పిటిసి గూడ సుదర్శన్ రెడ్డి, ఎంపీపీ కందగట్ల కళావతి, జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పులుగు సాగర్ రెడ్డి, సర్పంచులు కక్కెర్ల కుమారస్వామి, గూడ కుమారస్వామి ఇజ్జగిరి స్వప్న అశోక్,ఉపసర్పంచులు కోడూరి రఘు,పెండ్లి శారద కుమారస్వామి, నాల్లం వీరస్వామి, మండల పార్టీ అధ్యక్షుడు పసునూరి సారంగపాణి, మాజీ ఎంపీటీసీ కర్నూరి సంపత్, గ్రామ పార్టీ అధ్యక్షుడు అనుముల ప్రతాప్, తదితరులు పాల్గొన్నారు.

పలువురికి నంది అవార్డులు







నరసయ్యకు

నవతెలంగాణ లింగాలఘనపురం

మండలం లోని నేలపోగుల గ్రామానికి చెందిన ఎంపిటిసి, దళిత రత్న అవార్డు గ్రహీత గుగ్గిళ్ళ నరసయ్య నంది అవార్డును అందుకున్నారు. ఆదివారం తెలంగాణ ఉద్యమ కళాకారుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఉద్యమ గలానికి ఉత్తమ నంది అవార్డు-2023 వేదిక హనుమకొండ ఆర్ట్స్ సైన్స్ ఆడిటోరియంలో జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రజా యుద్ధనౌక గద్దర్ ,ప్రజా కవి గాయకురాలు విమలక్క, ఉద్యమ మరో యుద్ధనౌక కవి గాయకులు ఏపూరి సోమన్న , గిద్దె రాంనర్సయ్య ఉద్యమకారులు పృథ్వీరాజ్, బుల్లెట్ వెంకన్న రాజు తెలంగాణ 33 జిల్లాలలో ఉన్న ఉద్యమ కళాకారుల సమీక్షంలో ఉద్యమ ఉత్తమ నంది అవార్డు నర్సయ్య అందుకున్నారు. అవా ర్డుకు ఎంపిక చేసిన నిర్వాహకులకు, అందరికి కృతజ్ఞతలు తెలిపారు.

నరేష్‌కు ....

మండల కేంద్రానికి చెందిన రాగల నరేష్ కు నంది అవార్డులు అందుకున్నారు ఆదివారం హనుమకొండలోని హాట్సాయిండ్ సైన్స్ అండ్ ఆర్ట్స్ కాలేజీ ఆడిటోరియంలో తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమ గళానికి 2023 నంది అవార్డు అందజేశారు. ఎమ్మెల్యే రాజయ్య చేతుల మీదుగా నరేష్ నంది అవార్డును పొందారు. వార్డు ఎంపిక చేసిన వారికి నరేష్ ధన్యవాదాలు తెలిపారు

సంజీవకు

మండల కేంద్రానికి చెందిన కవి గాయకుడు, కళాకారుల రథసారథి గట్టగల్ల సంజీవ కు ఉత్తమ నంది అవార్డు దక్కింది. ఆదివారంతెలంగాణ ఉద్యమ కళాకారుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఉత్తమ నంది అవార్డు స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య , ఏపూరి సోమన్న చేతుల మీదుగా తీసుకోవడం జరిగింది. నా కలను గుర్తించి ఇచ్చినటువంటి కళాకారులకు అందరికి కృతజ్ఞతలు తెలిపారు.



అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-జఫర్‌గడ్

మండలంలోని ఓలాపురం గ్రామంలో ఆదివారం అంతర్గత సీసీ రోడ్లు, పాఠశాల పక్కా భవనం స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం సర్పంచ్ గార్లపాటి నీరజారెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడుతూ భారతదేశం మొత్తం కేసీఆర్ వైపు చూస్తుందని తెలియజేశారు. తెలంగాణలో చేసిన అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు దేశమంతా ప్రజలు కోరుకుంటున్నారు. కెసిఆర్ భారతదేశం ప్రజలకు తెలంగాణలో సంక్షేమ పథకాలు భారతదేశమంత అందించడం కోసం టిఆర్ఎస్ పార్టీ పెట్టడం జరిగింది అన్న. తెలంగాణలో ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చి ప్రజల మనవాళ్ళ పొందుతున్నాడు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ర డపాక సుదర్శన్ , జెడ్పిటిసి ఇల్లందుల బేబీ శ్రీనివాస్, మార్కెట్ చైర్మన్ గుజ్జారి రాజు, వైస్ ఎంపీపీ కొడారి కనకయ్య, రైతుబంధు మండల కోఆర్డినేటర్ కడారి శంకర్, పీఆర్ఓ పసునూరి మహేందర్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ తాటికాయల వరుణ్, ఎంపీటీసీ చంద్రయ్య, యూత్ అధ్యక్షులు తాటికాయల చేతన్, ఎంపీటీసీ శివయ్య, తదితరులు పాల్గొన్నారు.



'స్టేషన్ ఘనపూర్ అభివృద్ధిలో కడియం ముందంజ'

నవతెలంగాణ-రఘునాథపల్లి

స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం అభివృద్ధి చేయడంలో ఎమ్మెల్సీ, మాజీ ఉప ముఖ్యమంత్రి కడియం ముందంజలో ఉన్నారని రైతు సమన్వయ సమితి జిల్లా సభ్యులు, మాజీ జడ్పీటీసీ మారుజోడు రాంబాబు అన్నారు. ఆదివారం మండలకేంద్రంలో జరిగిన రఘునాథపల్లి, లింగాలఘనపూర్ మండలాల కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ లింగాలఘనపూర్, రఘునాథపల్లి మండలాలకు ఎమ్మెల్సీ కడియం శ్రీహరి సిఫారసు మేరకు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ రూ.17.60లక్షలు మంజూరి చేయడం జరిగిందని ఆయన తెలిపారు. గిరిజన తండాలు అయిన లింగాల ఘనపూర్ మండలంలోని ఎనబావి, పిట్టలోని గూడెం బీటీ రోడ్డుల నిర్మాణం కోసం రూ.కోట్లు, రఘునాథపల్లి మండలం గోవర్ధనగిరి గ్రామం నుండి మచ్చుపహాడ్ వరకు వయా గోపాల స్వామి తండా, చర్ల తండా, కుసుమబాయి తండాలకు రూ.11కోట్లు నిధులు మంజూరి అయ్యాయని తెలిపారు. ఇటీవల రఘునాథపల్లి మండలంలో నూతనంగా ఏర్పడిన సోమయ్యకుంట తండా పరిధి నక్కపొక్కల తండా, దర్గా తండా, పోతారాజు గండి బీటీ రోడ్డుకు రూ.3.70కోట్లు మంజూరి అయ్యాయని అన్నారు. కడియం సిపారసు మేరకు మంజూరిచ్చిన మంత్రి సత్యవతి రాథోడ్‌కు లింగాల ఘనపూర్, రఘునాథపల్లి మండల ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో ఆరు నూతన గ్రామ పంచా యతీ లకు ఉపాధి హామీ నిధుల ద్వారా ఒక్కొక్క గ్రామ పంచాయతీకి రూ. 20లక్షలు మంజూరి చేయించినట్లు తెలిపారు. అభివృద్ధి చేస్తున్న చేస్తున్న అభివృద్ధిపై గ్లోబల్ ప్రచారం చేయవద్దని ఆయన హితబోధ పలికారు. మాజీ వైస్ ఎంపీపీ మల్కాపురం లక్ష్మయ్య, నాయకులు ఎదునూరి గట్టేషం, కంసాని నర్సింహా రెడ్డి, హుస్సేన్ నాయక్, గైని శ్రీనివాస్, బంద కుమారస్వామి, ద్యావర యాకయ్య, బస్సురియ, నర్సింహులు, బిక్కు నాయక్, సుకునయ్య, కొంకీస్ ప్రకాష్ రెడ్డి, నర్సింహా, చౌదర్ పల్లి విజయ భాస్కర్, సిద్దులు, వడ్లకొండ శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



ప్రజలకు అండగా కడియం ఫౌండేషన్

నవతెలంగాణ - స్టేషన్ ఘనపూర్

ప్రజలకు అండగా కడియం ఫౌండేషన్ ఎల్లవేళలా ఉంటుందని సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పోగుల సారంగపాణి అన్నారు. మండలంలోని చాగల్లు గ్రామంలో ఆదివారం కడియం యువసేన మండల అధ్యక్షుడు జీడి ప్రసాద్, గ్రామ అధ్యక్షుడు అన్నెపు కుమార్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ 2023ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం తనకు సహకరించాలని, గ్రామ సమస్యలు తమ దృష్టికి తెస్తే, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో యువసేన సభ్యులు జాబు అనిల్, బూర్ల యాకయ్య, కూన రాజు, భాస్కల సమ్మయ్య, శాగ నరేష్, రంజిత్, అన్నెపు రాజు, లొంక విజేందర్, వైట్ల యాకయ్య, సంపత్, సతీష్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

బీరువాలు అందజేత

నవతెలంగాణ-సంగెం

దివంగత మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తీగల రవీందర్ గౌడ్ జ్ఞాపకార్థం కుమారుడు హైకోర్టు న్యాయవాది రాజేష్ మండలంలోని



లోహిత, షాపురం గ్రామాలకు హస్తికలను భద్రపరచుకునే బీరువాలను సర్పంచులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు జ్యోతి జగన్ మోహన్ రావు, సట్ల రాజుగౌడ్, ఎంపిటిసి అడ్డగట్ల దుర్గా రావు, కాపుల కనపర్తి సొసైటీ అధ్యక్షులు దొమ్మటి సంపత్ గౌడ్,ఉప సర్పంచ్ కొల రాజు,వరంగల్ ఉమ్మడి జిల్లా బార్ అసోసియేషన్ జిల్లా మాజీ కార్యదర్శి తీగల జీవన్ గౌడ్, అడ్వకేట్ మాజి ఎంపిటిసి జితేందర్ రావు, మాజీ సర్పంచ్ రాజు,నాయకులు రఘు,జగన్నాధం,రాము, తది తరులు పాల్గొన్నారు.